




# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 11, మార్చి 2025 | 16 పేజీలు





## ఇన్‌స్టాగ్రామ్ ట్రాప్
# నలుగురు మైనర్ల మిస్సింగ్
### గుంటూరుల ఆచూకీ లభ్యం

2 లో..

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మంచి కంటే చెడు ఎక్కువగా యువతను ప్రభావితం చేస్తుందనటానికి కరీంనగర్ లో చోటు చేసుకున్న ఓ ఘటనే అందుకు ఉదాహరణ.. కనీసం మైనారిటీ కూడా తీరని పసివారు యువత స్మార్ట్ ఫోన్లకు బానిస కావడంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన స్నేహితులతో చేసిన చాటింగ్ లు కుటుంబ సభ్యులకు తెలిసి మందలించడంతో ఏకంగా ఇల్లు వదిలి పరారయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ నగరానికి చెందిన నలుగురు మైనర్లు గత కొంతకాలంగా స్మార్ట్ ఫోన్లలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చాటింగ్ నిర్వహించారు.



## వారి పంట చివరి రైతులకు
# నీరందించాలి

పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయం తో పని చేయాలి.

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజలకు వాస్తవ పరిస్థితుల పై సమాచారం అందించాలి

55 లక్షల ఎకరాలలో రికార్డు స్థాయిలో వరి పంట సాగు

చుక్క నీరు వృధా కాకుండా సమర్ధవంతంగా నీటి నిర్వహణ జరగాలి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయం తో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ..హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి యాసంగి సాగు నీటి సరఫరా పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి ఆయా జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు సమాచారం అందుతుందని..

3లో...




2 లో..

## పడకేసిన
# ప్రత్యేక పాలన

కానరాని ప్రత్యేకాధికారులు

అటకెక్కిన అభివృద్ధి

పంచాయతీలకు నిధుల లేమీ

అప్పుల పాలవుతున్న కార్యదర్శులు

ఇన్‌ఛార్జిల పాలనలో ఇబ్బందులు

కొనరావుపేట, ప్రభాతవార్త :

కొనరావుపేట మండలంలోని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన పడకేసింది. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన అమలులోకి వచ్చింది. సర్పంచ్‌లు పదవీ కాలం ముగిసి 13 నెలలు కావస్తున్న తరుణంలో గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనలో నిధుల లేమీ కారణంగా అభివృద్ధి అటకెక్కింది. గ్రామాల్లో ధ్వంసమైన రోడ్లు, మంచినీటి పైప్‌లైన్లు, వీధి లైట్ల మరమ్మత్తులు, నూతన అభివృద్ధి పనులను చేపట్టకపోవడంతో ప్రజలు సమస్యలతో ..

## పోచమ్మవాడలో
# వ్యక్తి హత్య




2 లో..

### డంబెల్ తో మోది హతమార్చిన వైనం... స్థానికుల ఫిర్యాదుతో వెలుగులోకి

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ పోచమ్మవాడలో యువకుని హత్య కలకలం రేపింది. సోమవారం స్థానికులు ఒక ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో పోలీస్ లకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటి తాళం పగులగొట్టి లోనికి వెళ్లి చూడగా పూర్తిగా కుళ్లిపోయిన మృతదేహం కనిపించింది.మృతుని గురించి ఆరా తీయగా లక్ష్మీ నగర్ కు చెందిన రాము గా గుర్తించారు..రెండు రోజుల క్రితమే హత్యకు గురై వుంటాడని ప్రాథమిక అంచనాకు వచ్చిన పోలీస్‌లు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిమృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు.

## పడకేసిన ప్రత్యేక పాలన

మొదటి పేజీ తరువాయి..

సతమతమవుతున్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటికీ ఇంత వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం లేదు. దీంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా స్థానికంగా పంచాయతీ సెక్రటరీలపైనే మొత్తం భారం పడుతుంది. ఎప్పుడూ చూసిన గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఉండకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఎప్పుడూ చూసిన తాళాలు వేసి ఉంటున్నాయి. ఎంపిడిఓ లేకపోవడం, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ ఎప్పుడూ వస్తున్నారో ఎవరికీ తెలియడం లేదు.

పంచాయతీలకు నిధుల లేమితో కార్యదర్శులు లక్షల్లో పెట్టుబడులు పెడుతున్నారు. అయిన నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. ఇంత కాలం అప్పులు తెచ్చి పనులు చేపట్టాం. ఇప్పటి నుంచి తమ వల్ల కాదని కొనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదనను వెల్లబుచ్చుతున్నారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలగకపోయినా, ట్రాక్టర్లు డీజిల్ లేకపోయినా, మోటారు రిపేర్లు వచ్చిన, పైప్‌లైన్ లీకేజీలు, వాటర్ పైప్‌లైన్ లీకేజీ నిర్మాణాలు, కార్యదర్శులు చేపట్టకపోతే వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ఇంత కాలం కార్యదర్శులు సొంతంగా ఖర్చులు చేసిన వాటి బిల్లులు తిరిగి రాకపోగా, నగదు చెల్లించకుండా సామాగ్రిని షాపు నిర్వహకులకు ఇచ్చేందుకు నిరాకరిస్తుండటంతో పనులు అన్ని నిలిచే పరిస్థితులు నెలకొన్నాయి.

మండలంలోని గ్రామాలలో డ్రైనేజీల నిర్మాణం, మంచినీటి పైప్‌లైన్లు, రోడ్లు, కొన్ని గ్రామాల్లో వీధి లైట్ల మరమ్మత్తులను చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమా కావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది. 13 నెలలుగా పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండగా, ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో పల్లెలలో సమస్యలు పేరుకు పోతుండటంతో చేసేదేమీ లేక అప్పులు చేసి, పైపులైన్ల లీకేజీలు, బోర్ల మరమ్మత్తులు చేయిస్తున్నారు.

ప్రతి గ్రామ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుంది. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావాల్సి ఉంది. పంచాయతీల్లో పాలక వర్గాలు లేనందున నిధులు విడుదల చేయలేమంటూ కేంద్రం చేతులెత్తేసింది. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ



ఎన్నికలు నిర్వహించి ఉంటే కేంద్రం నిధులు సక్రమంగా విడుదలై ఉండేవి కానీ ఆవేమి లేక ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పేరుకుపోతున్నాయి. ఒక్కో అధికారికి మూడు పంచాయతీల బాధ్యలను అప్పగించడం, వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీ పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది.

నిధుల లేమీ, ప్రత్యేకాధికారుల పాలన పడకేయడం, అభివృద్ధి పనులు జరగకపోవడం, సమస్యలు విలయతాడవం చేస్తుండటంతో ఒక వైపు గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉంటే అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేయించి డబ్బులు తిరిగి రాక కార్యదర్శులు అప్పల పాలై ఆవేదన చెందుతున్నారు.

### ఇన్‌స్టాగ్రామ్ ట్రాప్

## నలుగురు మైనర్ల మిస్సింగ్

మొదటి పేజీ తరువాయి..

స్నేహితులైన నలుగురు మైనర్ బాలికలు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులకు రిక్వెస్టులు పంపి చాటింగ్స్ నిర్వహించారు. బాలికల ఫోన్ వ్యవహారంపై అనుమానం వచ్చిన తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్లను పరిశీలించగా చాటింగ్ వ్యవహారం బయటపడింది. వారిని తీవ్రంగా మందలించడంతో మనస్థాపానికి గురైన మైనర్లు ఇంట్లో నుంచి పరారయ్యారు. బాలికల తల్లిదండ్రులు వెంటనే పోలీసులను ఆశ్రయించడంతో అప్రమత్తమైన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బాలికలు ఉన్న ప్రాంతాన్ని కనిపెట్టారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన యువకులతో జరిపిన చాటింగ్ ఆధారంగా బాలికలు గుంటూరులో ఉన్నట్లు గుర్తించారు..వెంటనే ఒక ప్రత్యేక పోలీస్ బృందం గుంటూరుకు చేరుకొని నగరానికి చెందిన మైనర్ బాలికలను అదుపులోకి తీసుకొని క్షేమంగా తీసుకు వస్తున్నట్లు సమాచారం.

## పోచమ్మవాడ లో వ్యక్తి హత్య

మొదటి పేజీ తరువాయి..

ఘటన స్థలం లో లభ్యమైన ఆనవాళ్ళు , స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రెండు రోజుల క్రితం సంతోష్ ఇంట్లో స్నేహితులతో కలిసి విందు చేసుకున్నట్లు గుర్తించారు. ఆ సమయంలోనే గొడవ జరిగి హత్యకు దారి తీసే వుంటుందని భావిస్తున్నారు. మృతుని స్నేహితుల గురించి సమాచారం సేకరించిన పోలీస్ లు అనుమానితుడయిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.ఘటన స్థలాన్ని టౌన్ ఏసిపి వెంకటస్వామి సందర్శించి సిబ్బంది కి దర్యాప్తు వేగంగా చేయాలి సూచించారు.



## జర్నలిస్టుల ఐక్యత చాటుతాం

### ఇండ్ల స్థలాల సాధనకు ఉద్యమం

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య

**ఖమ్మం మార్చి 10, ప్రభాతవార్త:**
జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్య పరిష్కారం అవుతుందని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య పేర్కొన్నారు.సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వల్లా కొండలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు...రాష్ట్రంలో రెండు జర్నలిస్ట్ యూనియన్లు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు పాడుతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలి స్టులు ఫెడరేషన్ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష లు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు రాజశే ఖర్, జాతీయ నాయకులు ఆనందం , ,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ , సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మాను కొండ రవి కిరణ్, యాకేష్, కూరాకుల గోపీ, ఎస్.కె జానీపాషా, రమేష్, పెండ్ర అంజయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, షేక్ సుభాన్ , మాధవరావు, అయ్య బాలకృష్ణ , కృష్ణారావు, వెంకటే శ్వర్లు, నాగుల్ మీర, విష్ణు, శ్రీధర్, రామ కృష్ణ నాయక్, నాగమణి, రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

# విధులను పారదర్శకంగా సేవలు అందించాలి

### టిటిడిసిలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మార్చి 10, ప్రభాత వార్త:**
విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... మనం ప్రతిరోజు చేయాల్సి న విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రైయినర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సి న ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ వ్యవస్థ పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయి పరిధిలో ఎప్పటికప్పుడు గమనిస్తూ నూతన పద్ధతులను త్వరగా అర్థం చేసుకోవాలని, సమస్యాత్మక పరిస్థితులలో వాటిని పరిష్కరించేందుకు కృషి



చేయాలని కలెక్టర్ తెలిపారు. భూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, మనకు వచ్చే ప్రతి దరఖాస్తును చట్టం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, భూ లావాదేవీల పరిష్కారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని, నియమ నిబంధనలకు అనుగుణంగా విధులను నిజాయితీగా చేయాలని అన్నారు.మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడాలని, మన పేరు గుర్తు లేకపోయినా, మన పని శాశ్వతంగా గుర్తుంటుందని అన్నారు. నిజాయితీగా పని చేయాలని, ఒకసారి దారి తప్పితే అస్తిత్వం కోల్పోతామని, కాగితాల మీద మాత్రమే ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను తెలుసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల కోసం మాత్రమే మనం ఉన్నామని గుర్తుంచు కోవాలని అన్నారు.విధి నిర్వహణలో ఎప్పుడు ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ, వర్క్, వర్షిప్ లను సమాంతరంగా బ్యాలెన్స్ చేయాలని అన్నారు. అనంతరం పని ప్రదేశాల్లో ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ మెరుగ్గా పని చేసేందుకు వీలుగా కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సురేశ్ పొద్దర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు టి. కరుణాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సహిస్తే అద్భుతాలు వెలుగులోకి

### కమిషనర్ సతీమణి చైర్ పర్సన్ నిష్టాశర్మ

**క్రైమ్ ఖమ్మం మార్చి 10 ప్రభాతవార్త**
ఆసక్తి కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పోలీసు కమిషనర్ సతీమణి చైర్ పర్సన్ నిష్టా శర్మ అన్నారు, ఖమ్మం నగరంలోని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శన ను ఆమె ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక రంగాల్లో పరిశోధన ప్రాజెక్టులను రూపొందించడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయన్నారు, పాఠశాలలో విద్యార్థుల విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించిన తీరుజల్లు ఎంత ఆకట్టుకున్నాయని వివరించారు, ఉపాధ్యాయులు ఇలాంటి ప్రదర్శనలను గుర్తించి ఉత్సాహం ఉన్న వారిని ప్రోత్సహించడానికి వెలుగులోకి తీసుకురావాలని సూచించారు, వైజ్ఞానిక ప్రదర్శన తిలకించిన ఆమె వివిధ రకాల ప్రదర్శన ప్రదర్శించిన వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి నరసయ్య ఆర్ఐ కామరాజు ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు పోలీస్ అధికారుల సిబ్బంది అధ్యాపక బృందం పాల్గొన్నారు,

## కటకటాల్లో ఖమ్మం నగరచిట్ ఫండ్ డైరెక్టర్లు

**క్రైమ్ ఖమ్మం మార్చి 10 ప్రభాతవార్త :**
ఖమ్మం నగరంలో గత కొంతకాలంగా ప్రైవేట్ చిట్ ఫండ్ యజమానుల ఆగడాలు మితిమీరాయి, ముందుగా వినియోగాలను నమ్మించి చిట్ఫండ్లో చేర్పుకోవడం జరుగుతుంది, ఆ తర్వాత మోహం చాటేస్తూ బాధితులని మోసగిస్తున్నారు, తాజాగా సోమవారం ఓ ప్రైవేట్ చిట్ ఫండ్ డైరెక్టర్లను పోలీసులు అదుపులో తీసుకొని అరెస్ట్ చేయడంతో కటకటాల పాలయ్యారు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణ కథనం ప్రకారం వివరాలు లిలా ఉన్నాయి, మరిపెడ బంగ్లా కు చెందిన బి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదులు పురస్కరించుకొని 42 మంది చిట్టి బాధితులకు రెండు కోట్ల 17 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంది, బాధితులు చిట్ఫండ్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకుని తిరుగుతున్నారు, పోలీసులకు అందిన సమాచారం మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీడియోస్ కాలనీలో ఉన్న ఎస్ కరుణాకర్, ఎం ఉమామహేశ్వరరావులను చాకచక్యంగా పట్టుకున్నారు, చిట్టీలు కట్టి వారికి చెల్లించాల్సిన పైకం చెల్లించకుండా మొఖం చాటేసి తిరుగుతున్న వారు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. ఈ మేరకు వారిని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్టు అనంతరం కోర్టులో ఆధారపరచడంతో రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు

# శివ భక్తులు రామాయణం ఇంటింటికి ప్రచారం చేసిన మహనీయులు

**సంస్కృతి పరిరక్షకులు బేడ బుడగజంగాలు**

**సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్.**

**బుడగ జంగాల కాలనీలో ఘనంగా గాయత్రి మహాయజ్ఞం**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడే జాతి బేడ బుడగ జంగాల ది అని, సంస్కృతి పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉండాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. జగిత్యాల సామాజిక సమసత వేదిక ఆధ్వర్యంలో సోమవారం బేడ బుడగ జంగాల కాలనీలో గాయత్రి మహా యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగాలకు చెందిన కుటుంబాలు పెద్ద ఎత్తున యజ్ఞంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ బేడ బుడగజంగాలు శివ భక్తులని, శివ తత్వాన్ని, రామాయణ, భారత కథలను బుర్రకథ రూపంలో గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడంలో బుడగ జంగాల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. బుడగ జంగాలలోని పేద రికాన్ని ఆసరాగా చేసుకొని కొన్ని శక్తులు ప్రలోభాలకు గురిచేసి మతమార్పిడులకు పాల్పడుతున్నాయని,దీంతో వారి అస్తిత్వాన్ని కోల్పోయి సంస్కృతికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతి



గొప్పదైన హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. తమ కాలనీలో ఇంత పెద్ద ఎత్తున గాయత్రి యజ్ఞాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని పాల్గొనే విధంగా చేయడం ఎంతో సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వానరాసి మల్లవ్వ తిరుమలయ్య, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, కనికరం లచ్చన్న, సంపూర్ణాచారి, భూమారెడ్డి, బొందుకూరి శ్రీనివాస్, సూర్య నారాయణ, పురుషోత్తం, శ్రీనివాస్ గాయత్రి పరివార్ నిర్వాహకులు రామ్ రెడ్డి, వంగల భాస్కరాచారి, నాగభూషణం, వి హెచ్ పి నాయకులు పద్మాకర్, రాములు, అరుణ్, సంతోష్ వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పద్మశాలీల అభివృద్ధికై ప్రభుత్వం కృషి

**విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో అనేక అవకాశాలు**

**రైతాంగానికి ఎంత ప్రాధాన్యతఉనో పద్మశాలి కులస్తులకు అంతే ప్రాధాన్యత**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

పద్మశాలి కులస్తుల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారుమా ప్రభుత్వం రైతన్నలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో నేతన్నలకూ అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్న విధానపరమైన నిర్ణయంతో పని చేస్తున్నదన్నారు. హైదరాబాద్నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో అఖిల భారత పద్మశాలి మహాసభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ పద్మశాలీ సంఘ నాయకులు, తదితరులు హాజరై ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.పద్మశాలిలు ఆర్థిక, రాజకీయ, ఉపాధి, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందేలా క్రియాశీలక నిర్ణయాలు తీసుకునేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్రలోని షోలాపూర్ లో మన పద్మశాలీలు చాలా మంది ఉన్నారని అక్కడ పద్మశాలీ ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయలు ఇచ్చి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని హర్షించదగ్గ విషయమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆదర్శమూర్తిగా నిలిచిన లక్ష్మణ్ బాపూజీ పేరును ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి పెడతామని ప్రకటించారు. తెలంగాణ సాధన, తెలంగాణ నిర్మాణంలో పద్మశాలీలది గొప్ప పాత్ర అని కొనియాడారు. పద్మశాలీలు ఆత్మగౌరవంలోనే కాదు, త్యాగంలోనూ ముందుటారని అలాంటి పద్మశాలీలను గత



బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ధ్వజమెత్తారు. టైగర్ నరేంద్ర త్యాగం లేకుండా మలిదశ తెలంగాణ ఉద్యమం ముందుకు సాగలేదనేది నిజం అన్నారు. అలాంటి ఆలె నరేంద్రను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిగా చేస్తే కేసీఆర్ అనే ధృతరాష్ట్రుడు అలె నరేంద్ర పార్టీని బీఆర్ఎస్ లో విలీనం చేసుకోవడమే కాకుండా ఆయనను ఖతం చేసిన కథ పద్మశాలీలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ పద్మశాలీలను రాజకీయంగా ప్రోత్సహించిందన్నారు. ఏ మాత్రం అవకాశం వచ్చినా పద్మశాలీలను అభ్యున్నతే లక్ష్యమే మా ప్రభుత్వం విధానం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అఖిల పద్మశాలి అధ్యక్షులు కామార్తపు మురళి,తుమ్మల నాగేశ్వరరావు గారు, వరంగల్ కార్పొరేషన్ చైర్మన్ గుండు సుధారాణి, రాష్ట్ర కనిజాభివృద్ధి శాఖ చైర్మన్ వీరవత్రి అనిల్ గారు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపుల్ సెక్రెటరీ నరహరి గారు, వివిధ పట్టణాల అధ్యక్షులు, పద్మశాలి కుల బంధువులు, వివిధ రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది జగిత్యాల తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఉన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*సారంగాపూర్ ప్రభాత వార్త :*

మండలము లో నీ కోనాపూర్ గ్రామానికి చెందిన దన్నపునేని సుమన్ చంద్ర , 45 సం. లు, మనస్తాపం తో క్రిమిసంహారక మందు గత అది వారం, త్రాగగా కరీంనగర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించారు కోనాపూర్ గ్రామానికి చెందిన సుమన్ చంద్ర అనునతనికి అనారోగ్యం కారణాలవల్ల కారణం వల్ల మద్యపానానికి బానిసై, మనస్థాపం చెంది, గత ఆదివారం సాయంత్రం అ గుర్తుతెలియని గడ్డి మందు. త్రాగడం తో. చికిత్స కొరకు కరీంనగర్ ఓ ప్రైవేట్ హాస్పిటల్ తరలించారు అతను చికిత్స పొందుతూ సోమవారం



మధ్యహ్నం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు, మృతుని తమ్ముడు ధన్నపునేని సుజిత్ బాబు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు

# వారి పంట చివరి రైతులకు నీరు అందించాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయం తో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ..హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి యాసంగి సాగు నీటి సరఫరా పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి ఆయా జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ..మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు సమాచారం అందుతుందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం, ఎండిపోవడం తగ్గించాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ , ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. సాగు నీరు సరఫరా కాల్వల ద్వారా చేరని ప్రాంతాల్లో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల పంట నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాజకీయ దురు ద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన వాటిపై కలెక్టర్ లు వెంటనే స్పందించి ఐ పిఆర్ ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. ..మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద , 37 లక్షల బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. సాగర్ కేనాల్ లో నిర్వహణ సరిగ్గా లేకపోవడం షటర్ల వద్ద కొన్ని మరమ్మత్తు వల్ల చివరి ఆయకట్టుకు నీరు చేరుకోవడం లేదని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువలో విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని, 3 నియోజకవర్గాల మేర గోదావరి నీళ్లు 1500 క్యూసెక్కుల సీతా రామ ద్వారా తీసుకొని వచ్చామని తెలిపారు. కాల్వల పై మోటర్లు పెట్టి నీటి దుర్వినియోగం అవుతుందని అక్కడ రాత్రి సమయాల్లో విద్యుత్ బంద్ చేయాలని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఎక్కడికక్కడ బాధ్యతలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా , పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం , అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. 7 జిల్లాలో 44 వేల ఎకరాలలో కొంత ఇబ్బందులు ఉన్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీల విడుదల చేశామని తెలిపారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షి స్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత జిల్లా ఇరిగేషన్ అధికారి రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు

## క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని సాధించాలి

*కథలాపూర్ (మార్చి 10 ప్రభాతవార్త )*



సోమవారం రోజున జగిత్యాల జిల్లా ఉప వైద్య ధికారి డ్రా ఎన్. శ్రీనివాస్ కథలాపూర్ ఫ్ల పరిధిలోని వూట్పల్లి , రాజారాం తండా గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 నాటికి దేశంలో క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని సాధించడానికి వైద్య మరియు ఆరోగ్య శాఖ, జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం (విగినిశి), పంచాయతీ రాజ్ శాఖ సహకారంతో "టిబి ముక్త్ గ్రామ పంచాయతీ" ప్రచారాన్ని నిర్వహిస్తోంది అని తెలిపారు.టీబీ నిర్మూలన లక్ష్యాన్ని సాధించడానికి సమాజం భాగస్వామ్యం చాలా కీలకం మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా మార్గనిర్దేశం చేయబడి, టీబీ ఛాంపియన్‌లను గుర్తించి, ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ స్థాయిలో టీబీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి, స్థానిక గ్రామ పంచాయతీ సమక్షంలో పంచాయతీ స్థాయిలో అవగాహన కార్యకలాపాలు కల్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఇమ్రాన్ , లీ.శ్రీనివాస్ మరియు ఆరోగ్యపర్యవేక్షకులు టి.శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్ చినరాజం , తివిల్బీ !! ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*



కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చకులు చేపట్టారు. ఈ కళ్యాణ ఉత్స వాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏలాల వెంకటరెడ్డి డబ్బా రాజేష్ స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యులు కృష్ణారెడ్డి పడాల లచ్చన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి దాసరి రాజేష్ బండి తిరుపతి కొమురయ్య పాల్గొన్నారు

## లారీ అసోసియేషన్ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం

*కోరుట్ల, ప్రభాతవార్త*



కోరుట్ల ప్రభుత్వా సుపత్రిలోని ఐసిటిసి,( ఎస్ఎస్కె) ఆధ్వర్యంలో కోరుట్ల లారీ అసోసియేషన్ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి, బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ అన్వర్, మొహమ్మద్ వాజీద్,ఉమేర్,రాజు, ఇమ్రాన్,శకీల్,బారీ, రమేష్,ఐసీటీసీ సిబ్బంది, మల్లికార్జున్, సాజిద్, సంతోష్, వై ఆర్ జీ కే సిబ్బంది అనూష, శంకర్, నాగరాజు, రమేష్,లీల తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెం పల్లగుట్టపైన గల శ్రీ అయ్యప్ప గుడి ధ్వజస్తంభముకై విరాళం

*భీమారం, ప్రభాతవార్త*



బీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని పల్లగుట్టపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న దేవాలాయాలకు కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన నిమిష కవి నవీన్ అయ్యప్ప గుడి ధ్వజస్తంభముకై రూ.1లక్ష 82వేలు విరాళముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి, మన్నెగూడెం తాజా మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ తేలు నరేష్, గురు స్వామి కొండ కిషన్ గౌడ్, సూర్యా మెడికల్ రమేష్, డాక్టర్ సతీష్ లున్నారు.

## మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న మల్లేష్ యాదవ్

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :*



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో యాదవుల కుల దైవమైన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్స వం, జాతర శ్రీకృష్ణ యాదవ సంగం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ పాల్గొన్నారు. కులదైవం అయిన మల్లన్న స్వామిని దర్శించుకొని కుల బంధువులందరిని చల్లగా చూడాలని మల్లన్నస్వామిని వేడుకోని, సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, మండల నాయకులు రెబ్బస్ మధు యాదవ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, బైర మనోజ్ యాదవ్, ముక్కెర సతీష్ యాదవ్, అశోక్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీకృష్ణ యాదవ సంగ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ ఎన్నికల నిర్వహణ

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :*



మండలంలోని వర్ష కొండా ప్రథమికోన్నత పాఠశాలలో సోమవారం మోడల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పోలింగ్ కేంద్రాలలో ఏ విధంగా ఓటును ఓటు హక్కును వినియోగించుకోవాలి, అలాగే ఏ విధంగా పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించాలి అనే విధానంను విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ఎన్నికల విధులు నిర్వహించగా, మిగతా విద్యార్థులు మోడల్ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆర్థిక సాయం అందజేత

*కథలాపూర్ (మార్చి 10 ప్రభాతవార్త )*



కథలాపూర్ మండలం అంబారిపేట్ గ్రామానికి చెందిన కుక్కునూరు గంగనర్స య్యా కు రెండు కిడ్నీలు చెడిపోవడంతో. సోమవారం రోజున వారికి తన వంతుగా ఆర్థిక సహాయంగా. పోతారం గ్రామానికి చెందిన కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిలివేరి రవి రాధ దంపతులు ఐదు వేల రూపాయలు అందజేశారు ఆర్థిక సాయం అందించిన వారికి గంగ నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు ఆర్థికంగా చితికిపోయిన తమ కుటుంబానికి దాతలు ఎవరైనా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

## మెరుగైన విద్యుత్ సరఫరా కు చర్యలు.

*కథలాపూర్ (మార్చి 10 ప్రభాతవార్త)*



అంబరిపేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కలికోట హెచ్ టీ లైన్ కు సుమారు లక్ష విలువగల 600 కే వి ఏ ఆర్ లైన్ కేపాసిటర్స్ తండా రోడ్ లో ఏర్పాటు చేసినట్లు అంబర్పేట ఏఈ భూమేశ్వర్ తెలిపారు ఈ లైన్ కేపాసిటర్ బిగింపు ద్వారా చివరి మోటార్ల వరకు ఎటువంటి లో వోల్టేజ్ లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారురైతులు కూడా తమ మోటార్లకు స్వచ్ఛందంగా కేపాసిటర్లు బిగించుకొని విద్యుత్ ఆదా చేయాలని, రైతులు స్వయంగా విద్యుత్ మరమ్మతులు చేయకుండా ఎటువంటి సమస్య అయినా ఖచ్చితంగా సిబ్బంది, అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కోరుట్ల రూరల్ ఏ డి ఈ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైకుంఠ దామం వద్ద బోరు మోటర్ ఏర్పాట్లు

*కథలాపూర్ (మార్చి 10 ప్రభాతవార్త)*

కథలాపూర్ మండలం భూషణరావుపేట్ గ్రామంలో వైకుంఠధామం వద్ద గడ్డం గంగారం లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ గడ్డం భూమారెడ్డి బోర్ మోటార్ అందించారు. దీనికిగాను సుమారు లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు ఖర్చయినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం భూమ రెడ్డి మాట్లాడుతూ మండలంలో గడ్డం గంగారం లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం .బాడీ ఫ్రిడ్జ్ గ్రామాలలో బోరు మోటర్లు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గడ్డం దివాకర్ రెడ్డి, అబ్యుదయ సంఘ సభ్యులు రగుట్ల గంగాధర్,తరి అభి,ఖమ్మంపల్లి ప్రకాష్,రగుట్ల రమేష్,రగుట్ల విజయ్,ఖమ్మంపల్లి నడిపి రాజాం,శనిగరపు గణేష్, పాల్గొన్నారు



# ఇటిక్యాల విద్యార్థులకు ప్యూరీ ఫైడ్ మినరల్ వాటర్ ఏర్పాటు చేసిన వి.యం.ఆర్. ఫౌండేషన్,

.రాయికల్ ప్రభాతవార్త



:రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంచి నీటి సౌకర్యార్థం వి.యం.ఆర్ ఫౌండేషన్ సిద్దిపేట, పాఠశాల ఉపాధ్యాయుల సూచనలతో ఇరువై నాలుగు వేల విలువ గల ప్యూరీ ఫైడ్ మినరల్ వాటర్ ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ తెలిపారు. తపస్ జిల్లా బాధ్యులు వేదపండితులు చెరుకు మహేశ్వర శర్మ వేదమంత్రోచ్ఛరణలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు, వియంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పిఆర్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళఅమరనాథ్ రెడ్డి లు ప్లాంట్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యం.ఈ.వో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన, సబ్బండ వర్ణాల పిల్లలకు నిత్యం యథాశక్తి ఏదో ఒకటి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము నాయక్ తెలుపుతారని వారి స్ఫూర్తితోనే వి.యం.ఆర్ ఫౌండేషన్ కృషితో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సమిష్టి ఆలోచన తో ఇది సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు, ఆర్.యు.పి.పి.టి.జి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు పోన్నం రమేష్ గౌడ్, కన్నెవేని మల్లారెడ్డి, రాపర్తి నర్సయ్య, గాజెంగి రాజేశం, ముక్కెర శేఖర్, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నాగలక్ష్మి ౹, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి

రాయికల్ ప్రభాతవార్త



ఈరోజు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే గారు అని అన్నారు. ..స్త్రీల విద్యాభివృద్ధి మరియు హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే గారి వర్ధంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు...కెసిఆర్ గారు సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా గురుకుల పాఠశాలలో స్థాపించి విద్యావ్యవస్థను పటిష్టం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని అన్నారు...సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాలు కోసం అభివృద్ధి కోసం కవితక్క గారు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, మండల !! పట్టణ కో ఆర్డీనేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ తిలీది ఛైర్మన్ ఎలుగందుల ఉదయశ్రీ,గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డిరెడ్డి, మాజీ తిలీది వైస్ ఛైర్మన్ కొల్లూరి వేణు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కాదర్ల చంద్రశేఖర్ ,నాయకులు రుక్కు, డా౹ రఘునాథ్, సోమన్న, భూక్య లక్షీ ౹ , గంగు,గంగాధర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# అనితకు నేషనల్ లెజెండరీ ఎక్సలెన్స్ అవార్డు



జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

.భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ మరియు ఎన్జీవోస్ నెట్ వర్క్(భారత్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్టసేవలందించిన మహిళామణులకు అందజేసే నేషనల్ లెజెండరీ ఎక్సలెన్స్ అవార్డు ను జగిత్యాల కు చెందిన ప్రముఖ కవయిత్రి,రచయిత్రి అయిత అనిత హైదరాబాదులో సంస్థ చైర్మన్ డా.బిక్కికృష్ణ, సినీనిర్మాత కంఠంనేని రవిశంకర్ ,ఎన్జీవోస్ నెట్వర్క్ నేషనల్ డైరెక్టర్ రావి దేవికాచౌదరి లచే స్వీకరించారు. ఈ మధ్యనే వీరు జగిత్యాల సిటీకేబుల్ వారిచే మహిళాశక్తిమాన్ అవార్డును కూడా పొందారు. అనితను సాహితీ వేత్తలు,కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు మద్దెల సరోజన, లక్కారాజు శ్రీలక్షి ౹ , ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# జగిత్యాల వార్త

# రెవెన్యూ ఉద్యోగిని పద్మజకు మహిళా రత్నపురస్కారం

జగిత్యాలటౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల డివిజన్ లో సీనియర్ సిటీజెన్ల కు విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్డీవో కార్యలయ సీనియర్ సహాయకురాలు పద్మజ ను మహిళా రత్న పురస్కారం ను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అందజేశారు. సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఈ నెల మార్చి 8 నుంచి మార్చి 10 వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట రెవెన్యూ ఉద్యోగిని ,సీనియర్ సిటీజేన్స్ కు సేవలు అందిస్తున్న జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయం సీనియర్ సహాయకురాలు పద్మజ కు మహిళా రత్న పురస్కారాన్ని,వివిధ రంగాల్లో సేవలు అందించిన మహిళలను సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,,ఉపాధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి,ల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ 2025 ఏడాది ఆక్సీలరేట్ ఆక్షన్ అనే ఓ కొత్త థీమ్ తో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపు కుంటున్నా మన్నారు.వయో వృద్ధుల సంరక్షణ చట్టం పై సీనియర్ సిటీజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు..ఈ కార్య క్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,బీ.సీ. జేఏసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, ,రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ ,పెన్షనర్స్ ,సీనియర్ సిటీజేన్స్ ,వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల్ జిల్లా కేంద్రంలో సోమవారం జగిత్యాల జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. ఇటీవలే మృతి చెందిన ఫ్లెక్స్ ప్రింటర్ యజమాని జిల్లా అధ్యక్షులు మచ్చ రవీందర్ గారి ఫోటోకు నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. అనంతం అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లెక్సీ ప్రింటర్స్ ముడి సరుకులు, కరెంట్ బిల్, మరియు దానికి సంబంధించిన రవాణాచార్జీలు పెరిగినందువలన ఇటీవల కాలంలో ఫ్లెక్సీ ప్రింటర్స్ నడవలేని స్థితిలో యజమానులు ఉన్నారని, దీనితో ఆర్థికంగా నష్టపోయిన ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమానులు ఇదివరకు చాలామంది మరణించారని, ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ఫ్లెక్సీ ప్రింటర్ రేట్లు పెంచని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అనంతరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా: జీవి రమణారావు ఉపాధ్యక్షులుగా: ఎలిగేటి శ్రీనివాస్, చలిగంటి వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీగా రాజ్ కుమార్, కోశాధికారిగా సాయి దీపక్ ను ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫ్లెక్సీ ప్రింటర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ వాసు, రాష్ట్ర కోశాధికారి ఖదీర్, రాష్ట్ర అసోసియేట్ మెంబర్ బండ కుమార్, దేవేందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ ఉద్యమకారుడి ఆవేదన పెన్షన్ ఇప్పించండి అని వేడుకోలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ మోతే గ్రామానికి చెందిన తునికి గంగారం తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే వరకు తలపై వెంట్రుకలు పెంచుకోనని దీక్ష చేసి గుండుతోనే ఉంటూ నిరాహార దీక్షలు ధర్నాలు పాల్గొని తన కవితలతో ఉద్యమానికి అండదండలు అందించడంతోపాటు అనేక ఉద్యమాలలో పాల్గొని భాగస్వామి అవడమే కాకుండా ఉద్యమ సమయంలో కళాకారుల సంఘీభావంలో భాగంగా అనేక కవితలు రాసి ఉద్యమానికి స్ఫూర్తిని అందించాడు కానీ ఇప్పుడు ఉద్యమకారులకు ఇచ్చే పింఛన్ కోసం పోరాటం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు కనికరం చూపి తనకు పెన్షన్ మంజూరు చేయాలని మొరపెట్టుకుంటున్నాడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలమైన కళాకారుల పెన్షన్ మంజూరు కోసం అధికారుల చుట్టూ తిరగడమే తప్ప తనను పట్టించుకునే నాథుడు లేదని



వాపోయాడు పెన్షన్ మంజూరు చేయాలని పలుమార్లు గ్రామ మండల జిల్లా స్థాయి అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి పెన్షన్ మంజూరు అయ్యేలా చూడాలని తగిన న్యాయం చేయాలని కోరుతున్నాడు

## నేత్రదాత లచ్చయ్య సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త.



నేత్రదానం చేసి ఇద్దరి అందులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత రాంనేని లచ్చయ్య సంస్మరణ సభ ఓదెల మండల కేంద్రంలో తన నివాసంలో నిర్వహించినారు ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించగా మాజీ ఉపసర్పంచ్ తీర్థల వీరన్న చేతుల మీదుగా అభినందన పత్రం వారి కుటుంబ సభ్యులు భార్య బుచ్చక్క కుమారులు కోడండ్లు రాజమల్లు లక్షి ్మ సమ్మయ్య శాంతక్క, సునీల్ స్వరూప, మల్లికార్జున్ నవ్య. కూతురు అల్లుడు లచ్చమ్మ సమ్మయ్యమనుమలు మనుమరాండ్లకు ప్రశంస పత్రం అందజేశారు బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ మండల కార్యదర్శి క్యాతం మల్లేశం. బైరి వినోద్. జీడి నవీన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాసు సారంగం లు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### సిసి రోడ్లు ప్రారంభించిన

### ఎమ్మెల్యే విజయ రమణారావు.

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండలంలో ని పలు గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాట్ కింద సిసి రోడ్ల కు నిధులు మంజూరు కాగా సోమవారం సిసి రోడ్లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మండలంలోని కనగర్తి ,గూడెం ,ఇందుర్తి, జీలకుంట గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ సబ్ ప్లాంట్ కింద వివిధ గ్రామాలకు నిధులు మంజూరు చేశారని అదేవిధంగా ఓదెల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే విజయ రమణరావు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచులు ఎంపిటిసిలు ఆకుల మహేందర్ అంబాల కొమురయ్య పడాల రాజు అంకం రమేష్ పుప్పాల శంకర్ చొప్పరి సారమ్మ రాజయ్య తిప్పారపు శారద సంపత్ రాగిడి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగోని శ్రీనివాస్ గౌడ్ కసిరెడ్డి మహేందర్ రెడ్డి సిట్ల రాములు ఉడిగే సదయ్య, తాళ్లపల్లి సదయ్య,రెడ్డి రజనీకాంత్ తాళ్లపల్లి శ్రీనివాస్ జాగిరి కిషోర్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

## సస్పెన్షన్ ఎత్తివేయాలని అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి రామ్ చంద్రం సస్పెన్షన్ ఎత్తి వేయాలని అడిషనల్ కలెక్టర్ బీ. ఎస్ లత కు జిల్లా ఏ ఈ వో లు సోమవారం రోజున వినతి పత్రం అందజేశారు జిల్లా వ్యవసాయ అధికారి సస్పెన్షన్ పై అధికారులు పురాలోచించాలని కోరడం జరిగింది.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి

### సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్న సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయటం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా కేంద్రం ఎడ్యుకేషన్ హబ్ గా మారింది అని విద్య అభివృధి కి తన వంతుగా కృషి చేస్తున్నాను అని అన్నారు.గత ప్రభుత్వంలో పూర్తయిన నర్సింగ్ కళాశాలను ప్రారంభించడానికి కృషి చేయటం జరిగింది.2018 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గత ముఖ్యమంత్రి ని కోరి మెడికల్ కాలేజి సైతం సాధించుకున్నాం.మెడికల్ కాలేజి నిధుల మంజూరుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ని వారి కార్యాలయం లో కలిసి నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.రాయికల్ మండలంలో కస్తూర్బా పాఠశాలకు 4 కోట్లతో నూతన భవనం మంజూరు అయిందని అన్నారు.బీర్ పూర్ మండలానికి కస్తూర్బా పాఠశాల మంజూరు కాగా తుంగురు గ్రామంలో అద్దె భవనంలో ప్రారంభించ బోతున్నం అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ లు మంజూరు చేయటం జరిగింది.5 కోట్ల తో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ స్కిల్ యూనివర్సిటీ అనుబంధంగా టి ఆర్ నగర్ లో ఏర్పాటు చేస్తున్నాం అని పనులు జరుగుతున్నాయి అని అన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ లో ప్రభుత్వం ఏర్పడగానే అమ్మ ఆదర్శ పాఠశాలలు మౌలిక సదుపాయాలకు నిదులు మంజూరు చేశారని గుర్తు చేశారు.న్యూ హై స్కూల్ లో 10 లక్షల తో మౌలిక సదుపాయాలకు జిల్లా కలెక్టర్ నిదులు మంజూరు చేశారు.తెలంగాణ రాష్ట్రం లో రెసిడెన్షియల్ పాఠశాలలు బీసీ ఎస్సీ మైనార్టీ అద్దె భవనంలో ఉండగా చాలా ఇబ్బందిగా ఉందని గ్రహించిన ముఖ్యమంత్రి గారు అన్ని జిల్లా లో నూతన భవనాలు మంజూరు చేశారని 200 కోట్ల తో జగిత్యాల చల్ గల్ వాలంతరీ కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని బడ్జెట్ సైతం విడుదల చేయటం జరిగింది అని అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో విద్య అభివృధి కోసం ఎల్లప్పుడూ తన వంతుగా కృషి చేస్తామని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారం తో అభివృద్ధి చేస్తా అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.

## మరణించిన పోలీసు కుటుంబాలకు పూర్తి సహకారం అందిస్తాం

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున రమణా గుండె పోటుతో మరణించగా వారి కుటుంబానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం, కార్పస్ ఫండ్ కింద మంజూరు కాబడిన 7,56,000/ రూపాయలకు సంబంధించిన రెండు చెక్కు లను హెడ్ కానిస్టేబుల్ రమణా భార్య, కుమారునికి అందజేశారు.రమణా కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందాల్సిన బకాయిలను త్వరితగతిన అందజేసే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ఏదైనా సమస్య వస్తే నేరుగా సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ శశికళ, బి సూపర్ఇండెంట్ నయీమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య పాల్గొన్నారు



# మెట్‌పల్లి వార్త

## రైతు ధర్నాను విజయవంతం చేయాలి

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణంలో నేడు జరిగే పసుపు రైతు ధర్నా కార్యక్రమానికి పార్టీలకతీతంగా రైతులందరు హాజరై విజయవంతం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సోమవారం ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పసుపుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించాలని, రైతులు రేపు తలపెట్టిన ధర్నాకు ప్రతిఒక్క రైతన్న పార్టీలకు అతీతంగా పాల్గొనాలని,రైతన్నలను కూడా ఓట్ల కోసం మోసం చేస్తూ, పదవిలో ఉంటూ పబ్బం గడుపుతున్న నాయకులని నిలదీయాలన్నారు.అంబాసిడర్ అని ఒక రోజు, బెంజ్ కార్ అని ఇంకో రోజు రైతులను ఓట్ల కోసం వాడుకునే నాయకులని ప్రశ్నించాలని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో వచ్చే సిసన్ లో పసుపు రైతులు కోటీశ్వరులు కాబోతున్నారు అని విచ్చల విడిగా అబద్ధాలు మాట్లాడిన నాయకులు ఇప్పుడు రైతులకు సమాధానం చెప్పాలన్నారు.ఇటీవల జగిత్యాల వరకు మీకోసం నేను చేసిన పాదయాత్రకు మించి రేపటి రైతు ధర్నా వియవంతం కావాలని,బోర్డు పేరుతో కేంద్ర ప్రభుత్వం,రూ. 15,000 మద్దతు ధర అని కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు పార్టీలు ఓట్ల కోసం పసుపు రైతులను మోసం చేసాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి, బిఆర్ ఎస్ నాయకులు గడ్డం రాజరెడ్డి,బండ రాజేందర్, ఆరేళ్ళ రాజగౌడ్,పీసు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దాతల సాయంతో పోచమ్మ గుడి నిర్మాణం

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రంలో ఊర పోచమ్మ దేవాలయ పునర్ నిర్మాణానికి విరాళ దాతల సహకారంతో సుమారు 15 లక్షల విరాళం సేకరించగా పోచమ్మ గుడి ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం విరాళ దాతలు వివిధ కుల సంఘాల అధ్యక్షులు నాయకులు పాల్గొని ఆలయం పై కప్పు ( స్లాబ్) కు పూజా కార్యక్రమం నిర్వహించి స్లాపు వేసినారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దాతల సహకారంతో వివిధ కుల సంఘాల పెద్దల సహకారంతో గ్రామ ప్రజల సహకారంతో పోచమ్మ గుడి దేవాలయం నిర్మాణం చేపట్టి ఈ రోజున దేవాలయానికి స్లాపు వేయడం కోసం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గ్రామ పెద్దలు మహిళలు ప్రజలు అందరూ ఉగాది పండుగ పర్వదినం రోజున అందరూ పోచమ్మ దేవాలయానికి బోనాలతో వచ్చి తల్లికి మొక్కులు సమర్పించి తల్లి ఆశీర్వాదం తీసుకోవాలని అదేవిధంగా ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మ్మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ విరాళ దాతలు మరియు కుల పెద్ద మనుషులు పచిమట్ల శ్రీనివాస్ గౌడ్ తీర్థాల రాజారామ్ డాక్టర్ కె సతీష్ ముద్దసాని కుమారస్వామి బోడకుంట నరేష్ గోపతి ఎల్లయ్య తీర్థాల శ్రీనివాస్ వాస్తు తాటికొండ రామచంద్రం దాసరి కోటి అల్లం సతీష్ గడిగొప్పుల సంతోష్ గోలి చంద్రమోళి ఇప్పనపల్లి వెంకటస్వామి వంగ రాయమల్లు గోపతి సదానందం సూత్రాల స్వామి భోగే సదానందం ఇందుర్తి శ్రీనివాస్ నూతి సత్యనారాయణ మాట్ల కుమారస్వామి ఇందుర్తి శ్రీనివాస్ గెల్లు మల్లేష్ రాపేల్లి రాజయ్య కొండ్ర లక్ష్మణ్ నాగవెల్లి శ్రీమన్నారాయణ మినుగు సంతోష్ గడిగొప్పుల నరేష్ రామడుగు వెంకటేష్ రాచర్ల ప్రభాకర్ రాచర్ల ఓదెలు పల్కపాటి సదానందం గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## పల్లె దవాఖానలో ప్రజలకు మేలైన సేవలు

ఇల్లంతకుంట, ప్రభాతవా



పల్లె దవాఖానలోనే ప్రజలకు మరింత సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ ఆర్ రజిత పేర్కొన్నారు.మండల కేంద్రములో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పల్లె దవాఖానను ఆమె ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య సేవలు ఇక నుండి పల్లె దవాఖాన లో అందుబాటులో ఉంటాయని సూచించారు.మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా పల్లె దవాఖానలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్న పాటి జ్వరాలకు ప్రయివేట్ వైద్యులను ఆశ్రయించి వేలకు వేలు ఖర్చు పెట్టకుండా, ప్రభుత్వం ద్వారా అందించే సేవలు వినియోగించుకోవాలని అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంపత్ కుమార్,జీవనజ్యోతి,హెచ్ఈవో బండిపల్లి రమణ, సూపర్ వైజర్ రమణ ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిరాహారదీక్ష చేస్తున్న రైతులకు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం

ఇల్లంతకుంట, ప్రభాతవా



మండలములోని పెద్దలింగాపూర్ లో రిలే నిరహారదీక్ష చేస్తున్న రైతులకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం సంఘీభావం ప్రకటించారు.అనంతరం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీటి కోసం గత వారం రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న రైతులను ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు.రైతుల కన్నీళ్లు తుడవాల్సిన అవసరం స్థానిక ఎమ్మెల్యేకు లేదా అని ప్రశ్నించారు. రైతులను పరామర్శించే సమయం ఎమ్మెల్యేకు దొరకడం లేదా అని ఎద్దేవా చేశారు. రంగ నాయక సాగర్ నుండి వచ్చే ఎల్ఎం6 కాలువ కోసం ఆర్థిక శాఖ ద్వారా 1.25 కోట్ల ఫైనాన్స్ క్లియరెన్స్ చేయించక పోవడం భాదా కరమన్నారు.అన్నపూర్ణ, మధ్యమానేరు, రంగనాయక సాగర్ నుంచి తెలంగాణలోని కోటి ఎకరాలకు సాగు నీరు అందిస్తున్న ఇక్కడి రైతులకు నీళ్లు కారువయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గములోని ఇల్లంతకుంట, గన్నేరువరం, బెజ్జంకి మండలాల్లో కాల్వలు తవ్వించి లక్ష ఎకరాలకు గత ప్రభుత్వం సాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని, రైతుల కన్నీళ్లు తుడవాల్సిన హక్కు ఎమ్మెల్యే కు ఉందని సూచించారు. ఇటీవల పెద్దలింగాపూర్ లో మరణించిన ల్యాగల రాజయ్య, శీలం రజనీకాంత్ కుటుంబాలను రసమయి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్,ఎండిసాదుల్ ,పర్శరామ్, దేవేందర్ రెడ్డి ,అంతగిరి భాస్కర్ ,దయ్యాల మహేష్ ,కొట్టె వెంకన్న ,దయ్యాల మధు ,కాసుపాక దుర్గయ్య ,చదువాల సతీష్ ,బాలా గౌడ్ ఉన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ

ముస్తాబాద్ మార్చ్ 10 ప్రభాత వా



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు గూడెం గౌడ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం గౌడ సంఘం నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బడుగు, బల హీన వర్గాల ప్రజలను వేధించి న వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయ మని కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పరకాల అంజా గౌడ్. ఉపాధ్యక్షుడు లింగంపల్లి దేవ గౌడ్. లింగంపల్లి ఎల్లా గౌడ్. లక్ష్మీ ్మపతి గౌడ్. మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్ రావు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు. మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య. మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు మాజీ ఉప సర్పంచ్ శాడ శ్రీనివాస్. వివిధ పార్టీ నేతలు బాలయ్య కుర్ర సావిత్రి. గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్ గౌడ్ దుర్గా ప్రసాద్ గౌడ్ అక్షయ గౌడ్ అజయ్ గౌడ్ దిలీప్ గౌడ్ స్వామి గౌడ్ నాయకులు గౌడ సంఘం కుల బాంధవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు డప్పులతో ర్యాలీగా తరలివెళ్లి తహసిల్దార్ లగిశెట్టి భూపతికి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కాకముందే గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ మొదలైన ఉద్యోగ ఫలితాలు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వము అన్యాయానికి పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా మాదిగ ఉపకులాలకు, ఎస్సీ వర్గీకరణ కోరుకున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణను తక్షణం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఉద్యోగ నియామకాలు చేపట్టకూడదని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నరేష్ వర్మతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రామాలయాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి ప్రాచీన శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి జనార్దన్ రావు సోమవారము సందర్శించారు. ఆలయంలో స్వామివారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ చరిత్రను అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. వీరితో మండల విద్యాధికారి సంటి గంగారం, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, పంతుల వారి శంకర్, పొన్నాల బాల్ రెడ్డి, బాలకిషన్ లతోపాటు ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సా గౌడ్, కమిటీ సభ్యులు కిషన్, విజేందర్రెడ్డి, అక్క పెల్లి బాలయ్య, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.



## బీసీ సాధికారిత సంఘం బలోపేతానికై కమిటీల ఏర్పాటు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా



బీసీ సాధికారిత సంఘం పక్షాన సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ సంఘ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ, యువత కమిటీ, మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అందజేశారు. సంఘం కార్యాలయాన్ని నరేందర్ ప్రారంభించారు, నూతన కమిటీలను ఉద్దేశించి పొలాస నరేందర్ గారు మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘ కమిటీలు పారదర్శకంగా పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. బీసీలు జనాభా ప్రాతిపదిక పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. నిధులను బడ్జెట్లో కేటాయించాలని , బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఎదుగుదల చెందుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్, జిల్లా యువత అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్, గుజ్జే శివరామ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార, జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్, బీసీ నేత కందుకూరి రామ, జక్కని రవి, యువత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్ వెల్దండి సాయి కృష్ణ మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కావ్య ప్రమీల , ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ, కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయన్నారు.ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ కొనసాగిస్తూనే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

## రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికి, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని రామగుండం నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా అంబర్ కిషోర్ ఝూ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝూ పోలీస్ కమీషనరేట్ చేరుకొని ముందుగా సాయుధ పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం



పోలీస్ కమిషనరేట్ కార్యాలయంనకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్!!! పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ఐపిఎస్, పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీస్ అధికారులు, నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ్రాని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నూతన టెక్నాలజీతో నేరాల నియంత్రణకు కృషి చేస్తామని, ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతామని, కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల ప్రజల సహకారంతో ముందుకెళ్తామని అన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ, చట్ట పరిధిలో సామాన్యులకు న్యాయం జరిగేలా చూస్తామని, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో ఉన్న డిసిపిలతోపాటు తనను కూడా నేరుగా కలువవచ్చని, వారికి అండగా పనిచేస్తామని అన్నారు.

# పట్టుపురుగుల పెంపకం పై రైతులకు అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ రైతు వేదిక యందు ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పట్టు రైతు దినోత్సవ సందర్భంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ములుగు ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్, పెద్దపల్లి జిల్లా సెరికల్చర్ అధికారి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతుల పాలిట మల్బరీపట్టు బంగారం అని అన్నారు. పట్టుపురుగుల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వరి పత్తి కాకుండా సెరికల్చర్ వైపు రావాలని తెలిపారు. పట్టు పురుగుల పెంపకం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని ఒక ఎకరంలో



సంవత్సరములు ఐదుసార్లు పంట తీయవచ్చని తెలిపారు. పట్టు పరిశ్రమలలో ప్రపంచంలో భారతదేశం రెండవ స్థానంలో ఉందన్నారు. తెలంగాణ పట్టు పురుగుల పెంపకంకు చాలా అనుకూల ప్రాంతమని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలను అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని వారు అన్నారు. ప్రపంచంలో ప్రథమ స్థానంలో చైనా, రెండవ స్థానంలో భారతదేశం, రాష్ట్రాలవారీగా చూసినప్పుడు తెలంగాణలో నాలుగో స్థానం ఉందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో రెండు రకాలుగా మలబరి సాగు చేస్తున్నారని ఒకటి దశలి రెండవది మల్బరీ పట్టు అని రెండు రకాలు పండిస్తున్నారని తెలిపారు. మల్బరీ ఆకు నాణ్యత, వాతావరణ మార్పులు, వ్యాధులు పలు అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్, పెద్దపల్లి జిల్లా సెరికల్చర్ అధికారి తిరుపతిరెడ్డి, జెడి సూపరిండెంట్ దాస్, హార్టికల్చర్ అధికారి మహేష్, ఏవో ప్రత్యూష, ఏఈఓ శ్రీవాణి, మండల రైతులు!! తదితరులు పాల్గొన్నారు.

# 15 నెలల్లోనే ప్రజల ముంగిట్లో సంక్షేమ పథకాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా ర్త

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కేవలం 15నెలల్లోనే ప్రజల ముంగిట్లోకి ఎన్నో సంక్షేమ పథకాలు వచ్చాయని..పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు మండలంలోని అంకంపల్లి గ్రామంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించినఎమ్మెల్యే మాట్లాడుతూసీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఈ సంవత్సరం ఇవ్వడం జరిగింది అన్నారు. నాలుగేళ్ల కాలంలో



14 వేల ఇండ్లు మంజూరు అవుతాయి అన్నారు. మండలంలోని అంకంపల్లెను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని గ్రామానికి రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా పథకాలు అందివ్వడం జరుగుతుంది అన్నారు. అంకంపల్లెకు 119 ఇండ్లు మంజూరైనాయి అన్నారు. దీంతోపాటు మరో 15 రోజులలో నియోజకవర్గంలోని 126 గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయి అన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కానీ ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేనసదయ్య, ఎంపీడీవో పూర్ణచందర్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ సర్పంచ్ ఆకుల చిరంజీవి, మాజీ ఎంపీటీసీ కొత్తూరి లక్ష్మీ ్మ మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన బదిలీపై వెళ్తున్న సిపి ఎం.శ్రీనివాస్‌కు సోమవారం కమిషనరేట్ పోలీసు అధికారులు, సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న సిపి ఎం.శ్రీనివాస్‌కు రామగుండం కమిషనరేట్‌లో!! పోలీసుల గౌరవ వందనాలు సమర్పించి, గజమాలలతో సత్కరించి, వాహనంలో హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు కమీషనరేట్ పోలీసు అధికారులు, సిబ్బంది వాహనంకు ఏర్పాటు చేసిన తాడును లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సిపి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో పని చేసిన సమయం, చేసిన కార్యక్రమాలు మరువలేనివని, ఎంతో తృప్తినిచ్చాయని తెలిపారు. విధులు నిర్వహించిన 13 నెలల పాటు సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందికి, సిపిఓ సిబ్బందికి ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు



తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కష్టపడుతూ అందరి సమన్వయంతో పార్లమెంటు ఎన్నికలను, వివిఐపిల కార్యక్రమాలు, పోటీ పరీక్షలు, పండుగలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో పని చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఇక్కడి ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంగా ఒక టీమ్ లాగా అందరూ కలిసి కట్టుగా పని చేయడం బాగుందన్నారు.

# హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం బి పవర్ హౌస్ గడ్డ రాజీవ్ రహదారి సమీపంలో నిర్మిస్తున్న భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలీ ఠాకూర్ పరిశీలించారు. రామగుండం పట్టణంలోని రాముని గుండాల గుట్టపై బయటపడిన హనుమాన్ విగ్రహం వద్ద ముందుగా పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ విగ్రహ నిర్మాణం జరుగుతున్న తీరును సదరు కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాముని గుండాల గుట్టపై బయటపడిన చిన్నపాటి విగ్రహం ప్రదేశంలోనే 150 ఫీట్ల భారీ విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని తెలిపారు.!! రామగుండం నియోజకవర్గ ప్రజలందరిపై!! హనుమంతుని ఆశీస్సులతో ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# పేదింటి యువతి వివాహానికి కానుకలు అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



పేదింటి యువతి వివాహానికి దాతల సహకారంతో రూ.40 వేల విలువైన కానుకలను అందజేసి శ్రీ సీతారామ సేవా సమితి అండగా నిలిచింది. ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన తాళ్లపల్లి జోగయ్య జయ దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు కాగా, కూలి నాలి చేసుకుంటూ పిల్లలను చదివించారు. పెద్దమ్మాయి కరుణ ఇంటర్ పూర్తి చేయగా, రేపు ఆ యువతి వివాహం నిశ్చయించారు. హైదరాబాద్‌కు చెందిన యువకుడు ఆ యువతిని ఎలాంటి కట్న, కానుకలు లేకుండానే పెళ్లి చేసుకోవడానికి ముందుకు రాగా, అమ్మాయిని అత్తింటికి వట్టి చేతులతో పంపించలేని ఆ తల్లిదండ్రుల దీనస్థితిని తెలుసుకున్న శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించి ఇప్పటికే రూ.20 వేల రూపాయలతో పట్టు బట్టలు, బోళ్లు కొనుగోలు చేసి అమ్మాయి తల్లిదండ్రులకు అందజేశారు. ఇంకా దాతలు ముందుకు రావడంతో సోమవారం రూ.40 వేలతో మంచం, బీరువా, డ్రెస్సింగ్ టేబుల్, ఇతరత్రా సామాగ్రిని కొనుగోలు చేసి సోమవారం ఆ యువతికి!! అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు, సీతారామ సేవా సమితి సభ్యులకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఐత శివకుమార్, కంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో బాల్య స్నేహితుడు గోనె రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి సోమవారం అన్నదానం చేశారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యవర్గ సభ్యుడు చల్లా రవీందర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ముందుగా గోనె రాజిరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మిత్రులు ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో జరిగిన ఈకార్యక్రమంలో జనగామ తిరుపతి మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను, రాజిరెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ అధ్యక్షులు పిటి స్వామి, ఎబిఎపి సభ్యులు తుమ్మ సురేష్, మద్దెల దినేష్, చిన్న నాటి మిత్రులు కట్ట కుమార స్వామి, రాం శంకర్, ఆశ్రమ నిర్వాహకులు సత్తయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు 50వేల ఆర్థిక సహాయం.

కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త



మండలంలోని చిన్నరాతపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు బందెల రాజశేఖర్ కు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో కాలు పోగా జిల్లా అధికారుల సంఘం నాయకులు సోమవారం బాధితునికి రూపాయలు 50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి పడిగల ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తదితరులు ఉన్నారు.

# విగ్రహాలను ఆవిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తాం పొలిటికల్ జెఎసి హెచ్చరిక...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకొల్పిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాలను ముసుగులు తొలగించి ఆవిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేయాలని రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ జెడ్పీటిసి ఇనుకొండ జితేందర్ రెడ్డి పొలిటికల్ జేఏసీ నేతలకు సూచించారు. తిమ్మాపూర్ మండల




కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం పక్కన రిలే నిరాహారదీక్షలను సోమవారం సాంబారి కొమురయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఏసి,నాయకులు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం మండల కేంద్రంలో నెలకొల్పిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జెఏసి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు దశలవారీగా వినతి పత్రాలు సమర్పించామని అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ ఇంతవరకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ నిర్మాత,ఉప ప్రధాని విగ్రహాలను ముసుగులు వేసి అవమాన పరచడం సమంజసం కాదని, ఇప్పటికైనా అధికారులకు సానుకూలంగా స్పందించి ముసుగులు తొలగించి ఆవిష్కరించేందుకు సహకరించాలని కోరారు. లేనిపక్షంలో మండలంలోని అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి,చైతన్యం కలిగించి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించే వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తూనే,పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పొలిటికల్ జేఏసీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వంతడుపుల సంపత్,సుగుర్తి జగదీశ్వరా చారి,దుండ్ర రాజయ్య యాదవ్,మాతంగి శంకర్,సముద్రాల లక్ష్మణ్,బోయిని కొమురయ్య, దమ్మనేని నర్సింగరావు,మాతంగి అశోక్,పాశం అశోక్ రెడ్డి,కనకం రాములు,పారునంది జలపతి,ఎల్లపెల్లి సంపత్,వడ్లూరి శంకర్, మాతంగి లక్ష్మన్,కన్నం లక్ష్మన్,ఎల్లపెల్లి సిద్దార్థ్,తాటి పెల్లి సంపత్, ఉప్పులేటి రాజు,వడాల ప్రసాద్ గౌడ్,గంగిపెల్లి సంపత్,,గాజ సాగర్,ఎడ్ల భూంరెడ్డి,సంగుపట్ల మల్లేశం,,బోయిని తిరుపతి తదితరులతో సుమారు పాటు 60 మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థులు ఒలంపియాడ్ లో అత్యుత్తమ ఫలితాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని దీంతో సమాజం గురించి అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో నిర్వహించినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు పలు పోటీ పరీక్షల్లో జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి సమాజంలోని విషయాలను సమగ్రంగా సమూచితంగా తెలుసుకోవాలని చెప్పారు. రాబోయే రోజులకు కూడా చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు జి.కె.లోని విషయాలను క్రమం తప్పకుండా పుస్తకపఠనం,వార్తా పత్రికలను చదవడం ద్వారా పెంపొందించుకోవాలన్నారు. వివిధ సంస్థల వారు నిర్వహించేటువంటి పలు ప్రతిభా పరీక్షల్లో ఘన విజయాలు సాధించి ఇతరులకు దీటుగా నిలవాలని తెలియజేశారు.ఈ క్రమంలో గత నెలలో న్యూఢిల్లీ కి చెందిన పోటీ పరీక్షల సంస్థ అయిన గ్లోబల్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి పాఠశాలల స్థాయి జి.కె ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి 10 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.పాఠశాల స్థాయిలో ప్రతిభ చాటినందుకు, పతకాలను కైవసం చేసుకునందుకు పుష్పగుచ్ఛాలతో పాటు జ్ఞాపికలను అందేసి భవిష్యత్తులో నిర్వహించబోయే వివిధ స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు



# కుంగ్ ఫూ కరాటే లో భగవతి, ఆర్విన్ ట్రీ విద్యార్థుల విజయకేతనం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పెద్దపల్లిలో అంతర్జాతీయ షావోలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కుంగ్ ఫూ కరాటే




ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో పలు రాష్ట్రాల విద్యాసంస్థల నుండి విద్యార్థులు పాల్గొనగా భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలల విద్యార్థులు 16 మంది పాల్గొని విజేతలుగా నిలిచారు. అందులో 13 మంది బంగారు పతకాలు, ముగ్గురు రజత పతకాలను గెల్చుకుని విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ఛైర్మన్ బి. రమణ అభినందనలు తెలియచేసి పతకాలను సోమవారం ప్రధానం చేశారు.విద్యార్థులను విజేతలుగా నిలిపిన భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలల కరాటే మాస్టర్ మహేష్ కు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఆత్మరక్షణకు కరాటే , కుంగ్ ఫూ ఎంతో అవసరమని తెలియచేశారు.

# పారమితలో విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో 202425 విద్యాసంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస ప్రదర్శన ఇంటర్ పి. బి. ఎల్ ముగింపు వేడుకలలో శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ యు.ఉమేష్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు 275 మంది విద్యార్థులు పాల్గొన్న 55 ఉత్తమ ఇన్నోవేటివ్ గ్రూప్ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. పరిశోధన, సామాజిక శాస్త్రాల అనుసంధానం, సేకరణ వంటి వివిధ విభాగాల్లో ఈ ప్రాజెక్టులు విద్యార్థుల నైపుణ్యాలను, జ్ఞానాన్ని, మరియు ప్రతిభను చాటి చెప్పాయి. ఈ 55 ప్రాజెక్టులు ఈ నెల ప్రారంభంలో జరిగిన ఇంట్రా ప్రాజెక్ట్ బెస్ట్ లెర్నింగ్ స్కూల్ ఎగ్జిబిషన్ నుండి ఎంపిక చేయబడ్డాయి.అందులో 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.తెలంగాణ, మహారాష్ట్రలోని ప్రముఖ విద్యాసంస్థల నుండి వచ్చిన నిపుణుల బృందం ఈ ప్రాజెక్టులను మూల్యాంకనం చేసింది. ప్రతి తరగతి నుండి మొదటి మూడు ప్రాజెక్టులను వారి సృజనాత్మక విధానం, అత్యుత్తమ పనితీరు, వినూత్న పరిష్కారాల ఆధారంగా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఉమేష్ కుమార్ విజేతలకు అవార్డులు,సర్టిఫికేట్లు అందజేశారు. విద్యార్థుల సృజనాత్మకతను, కృషిని ఆయన ప్రశంసించారు. "ఈ యువ మనసులు సమర్పించిన వినూత్న ఆలోచనలు , పరిష్కారాలు నన్ను ఆకట్టుకున్నాయి" అని ఆయన అన్నారు. "ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ద్వారా పారమిత పాఠశాల తన విద్యార్థులకు పరిశోధన ఆధారిత విద్యను అందిస్తోంది, ఇది ప్రస్తుత సామాజిక సవాళ్లకు వినూత్నమైన పరిష్కారాలను కనుగొనడానికి వారిని సిద్ధం చేస్తుంది." ఈ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసన ద్వారా గత 9 సంవత్సరాలుగా దాదాపు 30 వేలకు పైగా విద్యార్థులు, 500 కు పైగా ఉపాధ్యాయులు ప్రయోజనం పొందారని పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు తెలిపారు. అనంతరం పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, సహకారం వంటి ముఖ్యమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, టి.యస్.వి.రమణ, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రశాంత్, కవితాప్రసాద్, గోపీకృష్ణ, పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, పి.బి.ఎల్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# ఆన్లైన్ గేమ్ తో అప్పులపాలై యువకుని ఆత్మహత్య

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఆన్ లైన్ గేమ్ ఆడి అప్పులపాలు కావటం తో అగ్రికల్చర్ బి ఎస్సి తృతీయ సంవత్సరం చదువుతున్న ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు మన్నెంపల్లి గ్రామానికి చెందిన సిరికొండ నిఖిల్ రావు వయస్సు 22 హైదరాబాద్ లో అగ్రికల్చర్ బీఎస్సి తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆన్ లైన్ గేమ్ లో డబ్బులు పోగొట్టుకున్నాడు అప్పులు కావటంతో మనస్థాపం చెందిన అతడు సోమవారం మన్నెంపల్లి కి చెందిన జాప రవీందర్ రెడ్డి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు మృతుని తండ్రి సిరికొండ తిరుపతి రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ యం డి ఎస్సై టి. వివేక్ తెలిపారు.

# మహిళా ఉద్యోగుల సేవలు భేష్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

కరీంనగర్,ప్రభాతవార్త:

జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగానికి తోడ్పడుతున్న మహిళా ఉద్యోగుల సేవలు భేష్ అని అడిషనల్ కలెక్టర్



లక్ష్మీ కిరణ్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నెరవేరుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను అమలు చేయడంలోనూ మహిళా ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోనే మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు త్రాగునీటి ప్యూరిఫైయర్, కూలర్ వితరణ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల త్రాగునీటి సౌకర్యార్థం కళాశాల పూర్వ విద్యార్థి ముక్క శివ కుమార్ రూ. 50 వేల విలువ గల త్రాగునీటి ప్యూరిఫైయర్, కూలర్ వితరణ చేశారు. ముక్క శివకుమార్ తనయుడు డాక్టర్ ముక్క శరత్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ రామస్వామి, కళాశాల అధ్యాపకులు ముక్క శరత్ ని అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముక్క శివకుమార్ ని కళాశాల పూర్వ విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని కళాశాల అభివృద్ధికి సహాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎస్సీ సమన్వయకర్త డాక్టర్ ఓదెలు కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ కళాశాల పూర్వ విద్యార్థుల కన్వీనర్ డాక్టర్ రాజేంద్రం, సిపిడిసి సభ్యులు అన్వర్, ఈసీ మెంబర్ రంగారెడ్డి, ఇతర అధ్యాపకులు, డాక్టర్ గణేష్, రాజ్ కుమార్, రవి ప్రకాష్, డాక్టర్ రవి, కిరణ్ కుమార్, ఉమా కిరణ్, మాధవి, సాయి, రమేష్, కళాశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ తర్వాతే..

## గ్రూప్ ఫలితాలు విడుదల చేయాలి..

## బుడిగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఎస్సి వర్గీకరణ చేయకుండా రాష్ట్రంలో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలని బేడ బుడిగ జంగం జనం సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్ చేసారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బుడిగ జంగాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిపాటి వేణు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ అతి త్వరలో పూర్తి చేయడానికి సిఎం



రేవంత్ రెడ్డి ఒక వైపు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తూనే, మరో వైపు ఎస్సి వర్గీకరణ ప్రక్రియ పూర్తికాక ముందే గ్రూప్ -1 ఫలితాలు ప్రకటించడం సరికాదన్నారు. ఈ నెల 17వ హాస్టల్ వార్డెన్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఫలితాలు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ కమీషన్ ప్రకటించిందని, ఎస్సి వర్గీకరణ జరగకముందే అన్ని రకాల ఉద్యోగాలు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారని, ఎస్సి వర్గీకరణ తీవ్ర స్థాయిలో నష్ట చేకూరుతుందని రాష్ట్ర అధ్యక్షులు వేణు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు ఆ చట్టం జివో రూపకంగా వచ్చి అమలు జరిగేంత వరకు ఫలితాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేసారు. గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు ఎస్సి రిజర్వేషన్ 15శాతం ఉన్న దాన్ని 18శాతానికి పెంచుతామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఈ అసెంబ్లీలో దానిని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. సుప్రీంకోర్టు ఇచ్చిన సూచన ప్రకారం మరో రెండు శాతం రిజర్వేషన్ పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏ గ్రూప్‌లో ఉన్న 15కులాలలో వెనుకబడిపోయిన కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మేజర్ కులమైన బుడిగ జంగాలకు చైర్మన్ పదవి ఇచ్చి, 10వేల కోట్ల రూపాయలు నిధి ఏర్పాటు చేయాలని బుడిగ జంగం రాష్ట్ర అధ్యక్షులు వేణు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొర్నాటి లింగయ్య, జాయింట్ సెక్రటరి పత్తి భాషా శివ, కోశాధికారి దొక్కా రాజేష్, నాయకులు వెంకట్, కళ్లెం మత్తు, చింతల అంజి, సంపత్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డు లో జ్యోతిరావు పూలే జయంతి కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ తాను మొదట విద్య నేర్చుకుని తర్వాత భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మారిందని అన్నారు. పేద ప్రజలకు పాఠశాలలు స్థాపించి చదువు నేర్పించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, జ్యోతిరావు పూలే జయంతి కమిటి చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, రఘు చారి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందే రాధిక, కొలిపాక శ్రీనివాస్, మహమ్మద్ ఖాలిక్ హుస్సేన్, గుడిపాటి జైపాల్ రెడ్డి, యేముల పుష్పలత, సొల్లు సునీత, పుల్ల రాధ, గోస్కుల నాగమణి, మల్లీశ్వరి, తాళ్లపల్లి శ్రీనివాస్, సొల్లు బాబు, కొలిపాక సమ్మయ్య, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ల శేఖర్, వేల్పుల ప్రభాకర్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్కె జలీల్, గోస్కుల మధు, రియాజ్, మొలుగు ప్రభాకర్, తులసి లక్ష్మణ మూర్తి, మార్త రవిందర్, ఇల్లందుల సమ్మయ్య, ఎర్ర శ్రీధర్, బొరగాల సారయ్య, పసుల స్వామి, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ అభివృద్దే.... దేశ అభివృద్ధి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

మహిళలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ములుగు ఫారెస్ట్ ఆఫీసర్ మాధవి శీతల్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా అభ్యుదయం మాత్రమే సమాజానికి పురోగతి కలిగిస్తుందని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో కృషి చేస్తున్నారని, వారికి సమాన అవకాశాలు ఉన్నాయని అన్నారు. కళాశాల రిజిస్ట్రర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏఎస్‌ఐ కమల, డాక్టర్ కె. మధులత, మహిళా అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా నవగ్రహ, నాగదేవత 11వ వార్షికోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస దేవాలయం నందు నవగ్రహ విగ్రహ, నాగ దేవత ప్రతిష్టాపన 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గూడూరు గ్రామంలోని శ్రీ రామకృష్ణ పరమహంస దేవాలయం నందు గత 11 సంవత్సరాల క్రితం నవగ్రహ, నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు. కాగా సోమవారం నవగ్రహ, నాగదేవత 11వ వార్షికోత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురారోహణం, యోగశాల ప్రవేశం, నవగ్రహ వాస్తు, యోగిని, క్షేత్రపాలక సర్వతోభద్ర మండపారాధనలు, మూల మంత్ర హోమాలు, జలాధివాసం హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవతా మూర్తుల ఆశీస్సులు పొందారు. అనంతరం దేవాలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువులు, శిష్యులు, లక్ష్మిదేవి, రామదాసు, నరేందర్ దాసు, కృష్ణ దాసు, శివదాసు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో వైద్య శిబిరం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు డ్రై డే మీద టిబి నిర్మూల శిబిర్ 100 రోజుల ప్రణాళికలో టిబి మీద అవగాహన కల్పించారు. దివ్యాంగులమని ఎవరు అధైర్య పడవద్దని, మనోధైర్యంతో అధిగమించాలని, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని విద్యార్థులకు మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ మహోన్నత పటేల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్ నాయక్, సూపర్‌వైజర్ అరుణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, ఆరోగ్య శాఖ సిబ్బంది సరళ, రజిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



# మున్సిపాలిటి కార్యాలయం ముందు కొత్తపల్లి వాసుల ధర్నా

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

మున్సిపాలిటి అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా కొత్తపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం జమ్మికుంట పురపాలక సంఘం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గత 15 రోజుల క్రితం జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లి 17, 20వ వార్డులకు ఆనుకొని ఉన్న రైల్వే కాంపౌండ్ గోడకు ప్రక్కన మాస్టర్ ప్లాన్ ప్రకారం 12 ఫీట్ల దారి ఉన్నదని, ఇప్పుడు రైల్వే కాంపౌండ్ గోడకు ఉన్న చిన్న చిన్న దారులను రైల్వే అధికారులు మూసి వేస్తున్నారని, ఇందువలన కొత్తపల్లి గ్రామ ప్రజలు రైల్వే గోడకు దగ్గర



ఉన్న ఇండ్ల యజమానులకు దారి లేక పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేకాక రైల్వే పరిధిలో రైల్వే కాంపౌండ్ గోడకు ఆనుకుని 9 ఫీట్ల మోరీ నిర్మాణం చేపట్టారు. ఈ విషయమై గత నెల 27న జమ్మికుంట పురపాలక సంఘం కార్యాలయం కమీషనర్ కి రైల్వే కాంపౌండ్ గోడకు ఆనుకుని ఉన్న 12 ఫీట్ల దారిని నిబంధనల ప్రకారమే తీసి కొత్తపల్లి గ్రామ ప్రజలకు రాకపోకలకు అనుకూలంగా సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలిపారు. 15 రోజులు అయిన కూడా పురపాలక సంఘం అధికారులు సరైన రీతిలో స్పందించకుండా కాలయాపన చేస్తున్నందున కొత్తపల్లి గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే అధికారులు మాత్రం వారి యొక్క పరిధిలో రైల్వే లైన్లు, మోరీ నిర్మాణం పనులను స్పీడ్ గా చేస్తున్నారు. ఇందు వలన కొత్తపల్లి గ్రామ ప్రజలు రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయిన కానీ పురపాలక సంఘం అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఇందుకు నిరసనగా కొత్తపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జమ్మికుంట పురపాలక సంఘం కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా జమ్మికుంట పురపాలక సంఘం అధికారులు ఎవరి ఒత్తిళ్ళకు భయపడకుండా నిబంధనల ప్రకారమే త్వరితంగా రైల్వే కాంపౌండ్ గోడకు ఆనుకుని ఉన్న కొత్తపల్లి పరిధిలో ఉన్న 12 ఫీట్ల దారిని తీసి కొత్తపల్లి గ్రామ ప్రజలకు రాకపోకలకు అనుకూలంగా సౌకర్యం కల్పించాలని కోరారు. లేని యెడల పురపాలక సంఘం అధికారుల అలసత్వానికి, నిర్లక్ష్యానికి నిరసనగా పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో కొత్తపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సలీం పాషా, గ్రామస్తులు రామంచ సాగర్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, జునూతుల మారుతి రెడ్డి, మేరుగు రాహుల్, వంశీ, ఆయిలయ్య, గాజుల స్వరూప, మేరుగు రేణుక, అబేదా, ఖూన్సీ, రజిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సీతానాగారం ఎంపిఎస్‌లో స్వయంపాలన

**గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలనదినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పాఠశాలలో పెద్ద తరగతులకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయుల అవతారమెత్తి తరగతి గదుల్లో భోధించారు. తమ తోటి విద్యార్థులను ఆకట్టుకోవడంలో సఫలీకృతులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం పులి దేవందర్ విద్యార్థులను అభినందించి స్వయంపరిపాలన దినోత్సవ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

# సహకార సంఘంలో జనరిక్ మందుల దుకాణం ప్రారంభం



**చొప్పదండి ప్రభాతవార్త,**

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ను సింగల్ విండో చైర్మన్ వెల్మమల్లారెడ్డి ప్రారంభించారు. చొప్పదండి పరిసర ప్రజలకు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన ఔషధాలు అందించడానికి లాభాపేక్ష లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కట్టుబడి ఉందని, కేవలం చొప్పదండి మండలం వారే కాక చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఉన్న సహకార సంఘం మెడికల్ షాపును వినియోగించుకొని , తక్కువ ధరకు మెడిసిన్స్ పొందవచ్చని వెల్మ మల్లారెడ్డి అన్నారు. దేశంలోనే నెంబర్ వన్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం గా ఉన్న చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిగా తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చవక ధరల నాణ్యమైన మందుల దుకాణం ప్రారంభించడం ఆనందకరంగా ఉందని అన్నారు, ఇందుకు అనుమతులు రావడానికి అన్ని విధాలుగా సహకరించి సమన్వయం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి చొప్పదండి మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మోడీ ప్రభుత్వ జనరిక్ మెడికల్ షాపును మొట్టమొదటిసారిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ లందరికీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలోమండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు, శాలువాలు కప్పి ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం భూంరెడ్డి, గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం. మాజీ జడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మీ నారాయణ, తోట కోటేశ్, మాజీ సర్పంచ్ లు వెల్మ నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతి రావు, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కోస్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, మంగళారపు మల్లారెడ్డి, సత్తూ నర్సయ్య, లంబు రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య, మాజీ కౌన్సిలర్ లు, దండే కృష్ణ, మాడూరి శ్రీనివాస్ నలు మాచు రామకృష్ణ, రైతులు గుర్రం నంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు మల్లయ్య ,శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి



**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ నమల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు చొప్పదండి నియోజకవర్గం లోరెండువందల కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం సీఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు చొప్పదండినియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్బుగా మార్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు అన్ని రంగాలలో రాణించాలంటే విద్య తప్పనిసరి అని గుర్తు చేశారు నియోజకవర్గాన్ని సీఎం మంత్రుల సహకారంతో అభివృద్ధి పథంలో తీసుకపోతాననితెలిపారు

## కృష్ణారెడ్డిని సన్మానించిన విండో పాలకవర్గం



**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటులో తోడ్పాటు అందించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు , చొప్పదండి మండల ఎంపీటీసీ ఫోరం మాజీఅధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సొసైటీ చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి , పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించి, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియ చేశారు. ప్రజలకు తక్కువ ధరలు నాణ్యమైన మందులు అందించేలా కృషి చేసినందుకు సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ప్రజలుమందులను వాడాలని సూచించారు ప్రధాని నరేంద్ర మోడీ సామాన్యునికి మందులు అందుబాటులో ఉండాలని దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు

## విద్యాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కృషి



**గంగాధర.. ప్రభాత వార్త ,**

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పురుమల్ల మనోహర్ అన్నారు. ఈ మేరకు. చొప్పదండి నియోజకవర్గం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా సోమవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేక చేశారు ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి సర్కారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాసి బుచ్చయ్య, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వేముల భాస్కర్, తోట సంధ్యా కరుణాకర్ ,బుర్గు గంగన్న, సత్తు కనుకయ్య, వంగళ పరంధాములు, దోర్నాల శ్రీనివాసరెడ్డి, పద్నాల రాజన్న, గుజ్జుల బాపు రెడ్డి, గరిగంటి కరుణాకర్, పెంచాల చందు, బొడ్డు మహేష్, అట్లా రాజశేఖరరెడ్డి , వేముల అంజి, గంగాధర సుదర్శన్, మ్యాక వినోద్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు బంద్



**చొప్పదండి ప్రభాతవార్త,**

జిల్లావ్యాప్తంగా మూడు రోజులపాటు ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులను బందు చేస్తున్నట్లు చొప్పదండి ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ అసోసియేషన్ సంఘం నాయకులు ఎక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ జిల్లా శాఖ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అనీఫ్ మహమ్మద్ ఆసిఫ్ సామల కిషోర్ రాయుడు తెలిపారు. ఈ మేరకు2024 25 లోకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 10!! నుండి25 !! జీఎస్టి పెంచడం వల్ల కేంద్ర ప్రభుత్వంపై నిరసనగా మూడు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులను పూర్తిస్థాయిలో బందు పాటిస్తున్నామని వారు తెలిపారు పెంచిన జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కలర్స్ ముడి సరుకుల ధరలు విపరీత స్థాయిలో పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు అందుకు నిరసనగా ఈనెల 12, 13, 14, రోజులలో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులను బందు చేస్తున్నామని తెలిపారు వినియోదారులు సహకరించాలని కోరారు పెంచిన జీఎస్టీని తగ్గించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు

## ఎల్లమ్మ బోనాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

అంతర్గం మండలంలోని కుందనపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన ఎల్లమ్మ బోనాల జాతరలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులతో కలిసి ఎల్లమ్మ దేవతను దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ ఇన్‌ఛార్జి ఆలేటి గణేష్, నారాయణ మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దొంగ సాక్ష్యాలు సమర్పించిన ఉపాధ్యాయురాలుపై విచారణ

**జూలపల్లి,ప్రభాతవార్త:**

వడ్కాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వీణావాణి పై వచ్చిన ఫిర్యాదులపై డీఇవో మాధవి ఆదేశాల మేరకు విచారణ నిర్వహించిన జూలపల్లి ఎంఇవో సరస్వతి ని తప్పుదోవ పట్టించి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు దొంగ సాక్ష్యాలను సృష్టించి, దొంగపత్రాలను సమర్పించిన వీణవాణి ని ఎంఆర్సీ సెంటర్ లో విచారణ నిర్వహించారు. ఈ ఎంక్వైరీలో తప్పుడు సాక్షాలను దొంగ పత్రాలను సమర్పించి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించేది నిజమేనని నిర్ధారణ కాగా తాను పొరపాటు చేశానని తనది తప్పేనని ఉపాధ్యాయురాలు వీణావాణి ఒప్పుకోగా ఎంఇవో సరస్వతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ సాక్ష్యాలను సమర్పించినందుకు ఆమెపై శాఖాపరమైన చర్యలకు డీఇవో మాధవి కి సిఫారసు చేస్తున్నట్లు ఎంఇవో సరస్వతి తెలిపారు. ఈ విచారణలో వడ్కాపూర్ హెచ్ఎం రమేష్ పాల్గొన్నారు.

## ఫైల్క్ లెఫ్ సైకిల్ మెనేజ్మెంట్‌పై శిక్షణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్ఎపిలో ఫైల్ లైఫ్ సైకిల్ మెనేజ్మెంట్‌పై అన్ని విభాగాల అధికారులకు, క్లారికల్ సిబ్బందికి సీనియర్ ప్రోగ్రామర్ ఐటి కార్పొరేట్ కె. శంకర్, మేనేజ్మెంట్ ట్రైనీ సిస్టమ్ ఎస్‌టిపిసి తిరుమల్‌లు సోమవారం ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. కాగిత రహిత, సమయా భావం కలుగకుండా



సంస్థకు సంబంధించిన అనుమతులు, లావాదేవీలు పేపర్ వర్క్ లేకుండా శాప్‌లోనే ముఖ్య అధికారుల సంతకాలు, కార్పొరేట్ స్థాయి అధికారుల అనుమతులను కంప్యూటర్ ద్వారానే అందించే ఫైల్ ముమ్మెంట్ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇకపై ఈ నూతన విధానాన్నే కొనసాగించాలని ఈ సందర్భంగా డిజిఎం(ఐటి) పిఎం ఈఆర్‌పి హర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెనేజ్మెంట్ ట్రైనీ సిస్టం ఎం. అశ్వని, ఆర్జీ2 ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**చొప్పదండి ప్రభాతవార్త,**



మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను మిఠాయిలను పంపిణీ చేశారు ఆవోప మహిళా విభాగం పంపిణీ చేశారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించి విద్యార్థులకు పుస్తకాలను ఇతర వస్తువులను వైశ్య మహిళ విభాగం నుంచి పంపిణీ చేశారు జిల్లా అధ్యక్షులు బొడ్ల గీతారాణి ప్రధాన కార్యదర్శి జి శ్రీదేవి కోశాధికారి ఏ శ్రీలత సంయుక్త కార్యదర్శి పి రజిత జి శ్రీదేవి సభ్యులు శివజ్యోతి పాల్గొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూటి శ్రీధర్ ఉపాధ్యాయులు బండపల్లి మల్లికార్జున్ గట్టు శ్రీవాణి మాధవరావు శారద సంఘం పట్ల సురేందర్ సుంకే ఉమాదేవి పాల్గొన్నారు

# బడుగు, బలహీన వర్గాల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- శాసన మండలి ఎన్నికల్లో సీట్లను బలహీన వర్గాలకు కేటాయించడం శుభసూచకం
- బిసి సబ్ ప్లాన్ భవిష్యత్‌లో రాజకీయాలకు అతీతంగా ఉపయోగించుకోవాలి
- రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- గౌడ చారిటుబల్ ట్రస్ట్ వసతి గృహ సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి

వేములవాడ, ప్రభాతవార్త.



బడుగు, బలహీన వర్గాల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వం బిసి కుల గణన సర్వే తరువాత జరుగుతున్న శాసన మండలి ఎన్నికల్లో సీట్లను బలహీన వర్గాలకు కేటాయించడం శుభసూచకమని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్ వసతి గృహ సముదాయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ స్థానాల్లో ఐదు స్థానాలు కూడా పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, బిసికి ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర మంత్రిగా స్వాగతిస్తున్నానని, ఇది చారిత్రాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఇదే ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని తీసుకొని రాబోయే కాలంలో 42శాతం రిజర్వేషన్లతోపాటు అందరూ ఐక్యంగా ఉండి సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ చదువుకునే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం 11వేల కోట్లతో 55 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం మంజూరు చేయడం దేశ చరిత్రలో విప్లవాత్మక నిర్ణయమని అన్నారు. ఒక విద్యార్థి నాయకుడిగా, బలహీన వర్గాల శాఖ మంత్రిగా ధన్యవాదాలు తెలియజేశారు. ఎంఎస్‌ఎంఈ పరిశ్రమల ఏర్పాటు బలహీన వర్గాలు ఉపయోగించుకొని, బిసి సబ్ ప్లాన్



భవిష్యత్‌లో బిసిలు రాజకీయాలకు అతీతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. మిత్రపక్షమైన సిపిఐ కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తికి కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, ట్రస్ట్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అగౌరపరిస్తే సమాజాన్ని అగౌరపరిచినట్లుగా భావించాలి

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

**సారంగాపూర్ ప్రభాత వార్త :** అంబేద్కర్ ను అగౌరపరిస్తే సమాజాన్ని అగౌరపరిచినట్లు గా భావించాలి. అని మాజీ మంత్రి వర్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు సారంగాపూర్ మండలం లో ని నాగునూరు గ్రామంలో సోమవారం అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ సమగ్రత కాపాడబడు తుందంటే ఆనాడు బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ మనకు అందించినటు వంటి భారత రాజ్యాంగం అని అన్నారు యావత్ ప్రపంచ దేశాలు కీర్తింపబడే గొప్ప మేధావి బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారుదేశ స్వాతంత్రం ఏర్పడిన తదుపరి భారతదేశం ఒక ప్రజాస్వామిక దేశంగా ప్రజాస్వామ్య హక్కులు పరిరక్షి ంపబడే విధంగా జాతి మత కుల వివక్ష అనేది లేకుండా అందరూ సమానం అని తెలియజెప్పే విధంగా భారత రాజ్యాంగం రచించిన మహాత్ముడు బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారుమన అందరి నినాదం ఈ దేశ సమగ్రత కాపాడడానికి ఏ విధంగా దేశానికి స్వాతంత్రం అందించినటువంటి బాపూజీ గారిని కీర్తించబడడం జరుగుతదో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నేను నినాదంతోనే మనం అందరం ఐక్యంగా నిలబడి ముందుకు పోవలసిన తరుణం మనల్ని ముందుకు తీసుకెళ్తుందన్నారుఆనాడు దేశ



స్వాతంత్రం కొరకు అహింస సిద్ధాంతం తోని దేశానికి స్వాతంత్రం సిద్ధింప చేసినటువంటి మహాత్ముడు బాపూజీ గారైతే సాధించుకున్నటు వంటి స్వాతంత్రానికి అర్థం చెప్పే విధంగా పాలకులు ఎవరైనప్పటికీ దేశంలో చేపడుతున్న టువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అన్నింటికి మూలం రాజ్యాంగం అని అన్నారుమహాత్ముడు బిఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కొలవడం మన అందరి బాధ్యత మన కర్తవ్యం అని అన్నారుఎవరు అయిన దుర్మార్గులు ఆ మహాత్ముడిని అగౌరవ పరిచినట్టు అయితే ఆ అవమానం మహాత్మునికి కాదు ఈ సమాజాన్ని ఆ గౌరవ పరిచినట్టు భావించాలన్నారుఅలాంటి ద్రోహులు ఎవరు అయిన చట్టపరిదిలో శిక్షింప చేయవలసిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉన్నది అన్నారు ఈ దురదృష్టకర సంఘటనపై బాద్యులకు తక్షణమే చర్యలు తీసుకునే విదంగా సంబంధిత పోలీస్ యంత్రాంగం స్పందించి నేరస్థుడు ఎంత తొందరగా చట్టానికి లోబడి చట్ట పరిధిలో శికింపబడితే భవిష్యత్తులో ఇటువంటి దుష్పరి ణామాలు ఏర్పడకుండా కట్టుదిట్టం అవుతాయన్నారు నాగునూరు లచ్చక్క పేట ఆనాడు ఈ కూడలిలో సమాజం అందరు కూడా ఆ మహాత్మున్ని ఇక్కడ ఏర్పాటు చేసుకున్నట్టు అయితే భారత రాజ్యాంగన్ని గౌరవించి నట్టు ఉంటుంది అన్న భావన తోని ఆ మహాత్ముని విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు నిందితులు ఎవరు అయిన వెంటనే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచంద్ర రెడ్డి , జగిత్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు, ధర్మపురి ఏఎంసి డైరెక్టర్ రవి , మాజీ సర్పంచ్ రాజయ్య, ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ విమల సుధాకర్, మాజీ సర్పంచ్ జమున రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నల్ల స్వామిరెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరీష్ ,జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ అద్యక్షుడు మధు ,అసాది రాజన్న, లవన్, తిరుపతి, అప్పల స్వామి, వాసం శ్రీనివాస్, గోపన్న బేరమహేష్ , మాజీ కౌన్సిలర్స్ నక్క జీవన్, మోగిలి సింగరావు, నక్క విజయ్ ,నక్క రమేష్, గంగారాం, శేఖర్, చందు, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, అజయ్, బాస మల్లన్న , నాయకులు తదితరుల పాల్గొన్నారు

# ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు

**కొనరావుపేట, ప్రభాతవార్త.** కొనరావుపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ సమీపంలో ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన గుంట మల్లయ్య అనే వ్యక్తి తన దిచక్ర వాహనంపై కొనరావుపేట వైపు వస్తున్నాడు. ఇదే క్రమంలో వీర్నపల్లి గ్రామానికి చెందిన దర్శనాల కర్ణాకర్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై కొనరావుపేట మండలం నుంచి వీర్నపల్లి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎదురెదురుగా వారు ఢీకొట్టుకోగా, మల్లయ్యకు కాలు విరగింది. కార్ణకర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించ్చారు. ఇందులో కర్ణాకర్ పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్‌కు తరలించారు.







# రాజన్న సేవలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి చేరకున్న ఎమ్మెల్యేను ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అందర్నీ చల్లంగా చూడు స్వామి అంటూ స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారి వెంట ప్రొటోకాల్ ఎఈఓ జి.అశోక్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్‌లు ఉన్నారు.

# టిబి ముక్త్ భారత్ గ్రామాలుగా ఎంపిక

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామన్నపేట, శివంగాలపల్లి గ్రామాలను టిబి ముక్త్ భారత్ గ్రామాలుగా ఎంపిక చేశారు. సోమవారం టిబి ముక్త్ భారత్ ప్రోగ్రాం అధికారులు కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆయా గ్రామాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా టిబి ముక్త్ భారత్ గ్రామాలుగా రామన్నపేట, శివంగాలపల్లి గ్రామాలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్, డిపిఓ బిగిందర్, ఎస్‌టిఎస్ జేత్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

# గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కాపిండ్ల చంద్రయ్య గౌడ్, ఉపాధ్యక్షునిగా వెంగలి ఎల్లయ్య గౌడ్, కోశాధికారిగా దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వికుర్తి మధూకర్ గౌడ్, కార్యదర్శిగా గొల్లపల్లి నాగరాజు గౌడ్ ఎన్నికయ్యారు.

# వార్తకు స్పందన

మంథనిరూరల్ ప్రభాతవార్త



బిట్టుపల్లి మూల మలుపు వద్ద చెట్లు తొలగించిన పోలీసులు ప్రమాదాలకు నిలయంగా మారిన బిట్టుపల్లి గ్రామం మూలమలుపు అనే శీర్షికతో ప్రాచురితమైన ప్రభాతవార్తకు స్పందించిన మంథని ఎస్సై డి రమేష్ చొరవతో సోమవారం జెసిబి సహాయతో రోడ్డు చుట్టుపక్కల ఉన్న చెట్లను తొలగించారు. ఇదిలా ఉండగా మంథని పోలీసులు స్పందించిన తీరు పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఈ ప్రాంతంలో ప్రమాద సూచికల బోర్డు ఇప్పటికైనా సూచిక బోర్డులు,,స్పీడ్ బ్రేకర్స్ భారీ కేట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి కార్యకర్తలతో చావా చిత్రాన్ని వీక్షించిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మంథని ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ కేంద్రం లోని గంగపురిలో ఎస్సార్ సినిమాస్ థియేటర్ లో తెలుగు చావా చిత్రాన్ని బీజేపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు అందరితో వీక్షి ంచారు.శంబాజీ మహరాజ్ జీవిత చరిత్రను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకుని హిందుత్వాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి,మంథని నియోజకవర్గ మండల అధ్యక్షులు, రాష్ట్ర,జిల్లా నాయకులు , కార్యకర్తలు ,హిందుత్వ అభిమానులు పాల్గొన్నారు.

# కుంభమేళ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

మగిరి ప్రభాతవార్త



మంథని నియోజకవర్గానికి చెందినవారు ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి కరీంనగర్ రెనే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ ను సోమవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు.విజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. కుంభమేళా బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు భూమి పూజ

వీర్నపల్లి ప్రభాత వార్త

వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు ఎ ఎం సి చైర్మన్ రాములు నాయక్ డి ఇ భాస్కర్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు అధికారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే లబ్ధిదారులు ఇట్టి కొలతలతో ప్రభుత్వం ఇల్లు లేని వారికీ మంజూరు చేస్తున్న ఇండ్లను కట్టుకోవాలని అన్నారు ఎ ఎం సి వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్,ఇంచార్జి ఎంపిడిఓ వాజిద్, ఇంచార్జి తహశీల్దార్ మారుతి రెడ్డి,ఏ ఇ హమీద్,కార్యదర్శి

# మంత్రి పొన్నంను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

..తంగళ్ళపల్లి,మార్చి 10, ప్రభాతవార్త.



వేములవాడ లో శ్రీ రాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షులు చుక్క రాజశేఖర్, తంగళ్ళపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న సమస్యలను మంత్రికి వారు విన్నవించారు..

# మడేలేశ్వర కళ్యాణోత్సవములో జిల్లా రజక సంఘం అధ్యక్షుడు

ఇల్లంతకుంట, ప్రభాతవా



మ్తండలములోని పెద్దలింగాపూర్ గ్రామములో జరిగిన మడేలేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవంలో జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్ సోమవారం పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘ సభ్యులు రమేష్ ను శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రజక సోదరులపై స్వామి వారి కరుణ ఉండాలని మొక్కులు చెల్లించుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక ం ఎ౯ంసబ౯ృయల్కుపర్శరాం,శ్రీనివాస్, కొము ర య్ య ,చ ం౦ దయ౯్య, వ ఎల్లయ్య,పెంటయ్య పాల్గొన్నారు.

# మడేలేశ్వర స్వామి కళ్యాణోత్సవములో మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవా



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో సోమవారం జరిగిన మడేలేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రజక సంఘం పెద్దలు రసమయి కి పుష్ప గుచ్చం అందించారు. అనంతరం శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్,నాయకులు కుమార్ యాదవ్,శ్రీనివాస్,రమేష్,నర్స య్య,రాజు,భాగయ్యపాల్గొన్నారు.

తిరుపతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,ఎ ఎం సి డైరెక్టర్ లు చంద్ర మోళి నాయకులు కాంతయ్య, సంజీవ్ ఉన్నారు.



మంథని వార్త



# ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసులలో పరిహారం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల కింద నష్ట పరిహారం పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో నమోదైన ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల ఆధారంగా మొత్తం 46 మందికి రూ.36,87,500 పరిహారం వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ప్రకారం ముస్తాబాద్ మండలంలో 3, కోనరావుపేట మండలంలో 6, వేములవాడ అర్బన్, రూరల్ మండలంలో 12, సిరిసిల్ల మండలంలో 5, చందుర్తి మండలంలో 3, బోయినపల్లి మండలంలో 4, తంగళ్లపల్లి మండలంలో 5, గంభీరావుపేట మండలంలో 2, ఎల్లారెడ్డిపేట మండలంలో 2, ఇల్లంతకుంట మండలంలో 3, జగిత్యాల జిల్లాలో ఒకరికి పరిహారం పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో వివరించారు.

# వీర్నపల్లిలో సావిత్రి బాయి పూలె వర్ధంతి వేడుకలు



వీర్నపల్లి ప్రభాత వార్త

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పర్మల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో వీర్నపల్లి మండల కేంద్రంలోభారత దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలుకి ఘననివాళ్ళు అర్పించారుఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూభారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం,ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చీరల శ్రీనివాస్ సలహాదారుడు దేశరాజు సత్తయ్య పిట్ల నాగరాజు కార్యదర్శి బోడ పృథ్వీరాజ్ తౌట్ అజయ్ జోగుల నవీన్ ఈడుగుల మైపాల్ బుర్ర వేణు కోశాధికారి దేశరాజ్ తిరుపతి, గంగాధర, నరేష్, మోహన్, తదితర బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది

# లయన్స్ క్లబ్ ధర్మారం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

*ధర్మారం ప్రభాతవార్త*

ధర్మారం మండల కేంద్రంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ధర్మారం అధ్యక్షులు రవీందర్ శెట్టిఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు



చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ధర్మారం తహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్, మండల వైద్యాధికారి నార్ల అనుదీప్ సోమవారం నాడు ప్రారంభించారు. సుమారు 155 మంది పరీక్షలు చేసుకోగా తొలి విడతగా మందిని ఆపరేషన్ నిమిత్తం47 కరీంనగర్ రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను తాహసిల్దార్ ఎండి వకీల్ కొనియాడారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రేకుర్తి కంటి ఆసుపత్రి ఎందరో నిరుపేదలకు కంటిచూపును ప్రసాదించి అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎం రమేష్, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి, రిజనల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ కామని శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, రిజనల్ సెక్రటరీ పుచ్చకాయల మునీందర్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి ఎండి ముజాయిదు, కోశాధికారి కట్ట రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఇప్ప మల్లేశం, సభ్యులు కడారి కుమార్, అక్కినపల్లి చంద్రయ్య, సామల సత్యనారాయణ, డాడీ నాడెం శ్రీనివాస్ఉప్పలంచ దయనందు మరియు ఏఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా నరసింహస్వామి కళ్యాణం

*వెల్గటూర్, ప్రభాతవార్త, మార్చి 10 :*

వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట శివారులో పెద్ద గుట్టపై వెలసిన శ్రీ నాగపల్లి లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం జగన్నాథం విష్ణువర్ధన,



మురళీధర స్వాములు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రాబోధిక, బలిహరణం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వసంతోత్సవం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా జరిపించారు. స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించిన భక్తులు తరించిపోయారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు స్వామివారి ఉత్సవ విగ్రహాలను శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు స్వామి వారికి మంగళహారతులతో ఎదురేగి భక్తి ప్రవత్తులు చాటుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# కరబుజ పై ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ

*గొల్లపల్లి ప్రభాతవార్త :*

కరబూజపై ఐసీసీ క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్షిప్ ట్రోఫీని చెక్కి క్రికెట్ పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు ప్రముఖ సూక్ష్మ కళాకారుడు గాలి పెల్లి చోలేశ్వర్ చారి. ఆదివారం రాత్రి దుబాయ్ లో జరిగిన ఐసీసీ ఛాంపియన్షిప్ 2025 క్రికెట్ టోర్నమెంట్లో భారత్ గెలిచి కప్పు కైవసం చేసుకున్న సందర్భంగా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు చోలేశ్వర్ చారి కరబుజపై ట్రోఫీని చెక్కి దానిపై ఇండియా విన్ ఐసీసీ 2025 అని చెక్కి ఈ విజయాన్ని కల్పించినటువంటి టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరియు క్రికెట్ టీం కి అంకితం ఇస్తున్నానన్నారు




# హామీల అమలు ఇంకెప్పుడు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి

*ఎండపల్లి ,ప్రభాతవా*

మ్తండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని మండల బిజెపి అధ్యక్షులు రావు హన్మంతు రావు,,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు ,మండల పార్టీ శ్రేణులు ఆద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించారు, ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వస్తే అది చేస్తాం.ఇది చేస్తాం.అంటూ అర చేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు ఎగనామం పెట్టింది.రైతులకు సన్న వడ్లకు బోనస్ ఇంకా అందలేదు,అధికారంలోకి వచ్చాక చెప్పిన ఏ హామీ కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చలేదు.కొత్త పింఛన్ల మాటే ఎత్తడం లేదు,,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.2లక్షల రుణ మాఫీ మండలంలోని రైతులకు ఇప్పటివరకూ పూర్తి స్థాయిలో అందడం లేదు ఆగస్టు లోపు రైతులందరికీ రూ.2లక్షల వరకు సంపూర్ణంగా రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో చెప్పిన క్షేత్ర స్థాయిలో మాత్రం రైతులకు పూర్తి స్థాయిలో మాఫీ అయినట్లు లేదు.అలాగే రైతులకు సన్నపు వడ్లకు బొనస్ వెంటనే ఇవ్వాలని ,ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు,అనంతరం మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం, అందజేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు,గ్రామాల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పార్టీ,,యువ మోర్చ నాయకులు పాల్గొన్నారు

# నృసింహాలయానికి వెండి ఆభరణాలు బహుకరణ.

*ధర్మపురి ప్రభాతవార్త.*

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి మూడు కుటుంబాలకు చెందిన భక్తులు రూ. 3 లక్షలు విలువ చేసే వెండి ఆభరణాలను విరాళంగా అందించారు. దేవస్థానం మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అక్కన పెల్లి సునీల్ కుమార్, హైదరాబాదుకు చెందిన వెన్నం రాజేశ్వర్ రెడ్డి లు రూ. 3 లక్షల విలువ చేసే శంకు చక్రం, ముంజేతు ఆభరణాలను తయారు చేయించి సోమవారం దేవాలయానికి అందించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వారికి స్వామి వారి శేష వస్త్రాలను అందించారు.






# మహిళా బీడి కార్మికులకు రూ. 4000 పెన్షన్ అందించాలి

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

మహిళా బీడి కార్మికులకు రూ. 4000 పెన్షన్ అందించాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని రత్నంపేట గ్రామంలో సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మహిళా బీడి కార్మికులందరికి



మేము అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలో భాగంగా ప్రతి మహిళ బీడి కార్మికురాలికి 4000 రూపాయలు చేయూత పథకంలో భాగంగా బ్యాంకు ద్వారా జమ చేస్తామని వాగ్దానం ఇచ్చిందని తెలిపారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో బీడీలు చేస్తూ జీవనోపాధి పొందుతున్న దాదాపు 15 లక్షల 50 వేల మంది మహిళా బీడి కార్మికులకు రూ. 4000 పెన్షన్ ఇస్తా అని మాట తప్పిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. దాదాపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2,50,000 మంది మహిళా కార్మికులు బీడి పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు పూర్తి కావస్తున్న కూడా మహిళా బీడీ కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేదని పేర్కొన్నారు. అలాగే కొత్తవారికి పెన్షన్స్ సౌకర్యం కల్పించిన పరిస్థితి లేదు. ఇప్పటి వరకు కూడా పథకం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కావున మీరు ఇచ్చిన హామీలో భాగంగా నిలబెట్టుకోవాలని జిల్లా సిపిఎం పార్టీ కమిటీ (కమ్యూనిస్టు పార్టీ) డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలో పనిచేస్తున్న మహిళా బీడీ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, రత్నంపేట గ్రామ మహిళా బీడి కార్మికులు గొండ సరిత, గురిజాల మమత, కుంభం మంజుల, కందారపు లలిత, ఎడ్ల సంధ్య, ఏడిగ జ్యోతి, రంగీరామ, రంగి రజిత, రంగి అయిలవ్వ, రాజన్నపేట మహిళా బీడి కార్మికులు తిరుమల, సుమలత, యశోద, దుబ్బపూల, జ్యోతి, కమల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో సావిత్రిభాయిపూలే వర్ధంతి

*గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త*

భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిభాయిపూలే 128వ వర్ధంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిమ్నజాతి వర్గాల అభ్యున్నతికి సావిత్రిభాయిపూలే చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. మహిళల సకల హక్కుల కొరకు పోరాటాన్ని సామాజికభాధ్యతగా తీసుకొని పోరాడిన ధీశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యయనవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యాకుబ్పాషా, కన్నబోయిన వెంకన్న, అధ్యయనవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చుంచ బాలయ్య పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాతవార్త:**

ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిరక్ష ్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్ (రెవెన్యూ), జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 226 దరఖాస్తులు వచ్చాయి.అందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 34 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 16, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 14 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలి:**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆస్తిపన్ను బకాయిలను తప్పనిసరిగా చెల్లించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్దేశిత లక్ష ్యం చేరుకోకుంటే ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధుల విషయంలో ఇబ్బంది అవుతుందన్నారు. ప్రభుత్వ నిధుల నుంచి నెలాఖరులోగా చెల్లించాలని ఆదేశించారు.

**ఈజీఎస్ పనులు,ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలి**

జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఈజీఎస్ పనులు , ఎస్డీఎఫ్ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో కిచెన్ షెడ్లు ప్రహరీ పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తూ పనులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.ఎస్డీఎఫ్ పనుల గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. ఆర్అండ్ బీ,పంచాయతీరాజ్, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించేందుకు టోకెన్ నెంబర్ జనరేట్ చేయాలన్నారు. గ్రౌండింగ్ అయిన వాటికి ప్రోగ్రెస్ రిపోర్ట్, ప్రోగ్రెస్ అయిన వాటికి ఎంబీ రికార్డులు అవుతుండాలన్నారు. మండలాల్లో ఎంపీడీవోలు, మునిసిపాలిటీల్లో కమిషనర్లు క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తూ, పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేసుకోవాలన్నారు.

**వ్యవసాయతేర భూములను గుర్తించాలి:**

నిర్దేశించిన గడువులోగా జిల్లాలో వ్యవసాయతేర భూములను గుర్తించాలని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అదనపు కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్ మాట్లాడారు. గ్రౌండింగ్ పనులు, సూపర్ చెక్, గ్రామాల్లో మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. గ్రీవెన్స్, లాగిన్ లో ఉన్నవి క్లియర్ చేయాలని సూచించారు. ఇళ్ల వివరాలను నివేదిక రూపంలో అందించాలని సూచించారు.





# ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## ప్రజావాణి ఫిర్యాదులు :50.. జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో,అదనపు కలెక్టర్ బి, ఎస్ లత, ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు.

**ధర్మపురి ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయంలో సోమవారం స్వామివారి బ్రహ్మోత్స వాలను వైభవంగా ప్రారంభించారు. ఉదయం వేళలో దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్స వాలలో భాగంగా దేవస్థానం అధికారులు, అర్చకులు, సిబ్బంది ఉదయం వేళలో ఆలయ యాజ్ఞికులు కందాల పురుషోత్తమ చార్యుల ఇంటికి వెళ్లి మంగళ వాయిద్యాలతో దేవాలయానికి తీసుకువచ్చారు. అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ దీక్ష వస్త్రాలు అందజేశారు. అనంతరం దేవస్థానంలో సంకల్పాలు, అంకురార్పణ, కలశ స్థాపన, విశ్వక్సే న , పుణ్యా వచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులకు, వేద పండితులకు దీక్ష వస్త్రాలు అందించారు. సాయంత్రం వేళలో శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి , వెంకటేశ్వర స్వామి వార్ల ఉచ్చామూర్తులను వేదికపై ఆసీనులను చేసి పూలమాలతో అలంకరించారు. అనంతరం ఊరేగింపుగా నరసింహ స్వామి వారిని చింతామణి చెరువు పక్కన గల స్థలంలో వేదికపై ఆసీనులను చేయగా, వెంకటేశ్వర స్వామి వాళ్లను టీటీడీ కళ్యాణమంటపం వద్దకు పురేగింపుగా తీసుకువెళ్లారు. చింతామణి చెరువు పక్కన గల స్థలంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం నిర్వహించే స్వామివారి కళ్యాణం కోసం పుట్ట బంగారాన్ని సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజల అనంతరం తిరిగి ఊరేగింపుగా స్వామివార్లను ఆలయానికి తీసుకువెళ్లారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు బ్రహ్మోత్స వాల కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు.దేవస్థానం మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ,వెన్నెల దంపతులు స్వామి వారి కళ్యాణం కోసం పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ రాం నర్సి ంహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై లు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, ఉమాసాగర్ లు బందోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, తహసిల్దార్ కృష్ణ చైతన్య, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





# రాజన్న సేవలో రవాణా శాఖ మంత్రి పొన్నం





**వేములవాడ, ప్రభాతవార్త:**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఈవో వినోద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించిన మంత్రి గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులున్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

## పనులు ప్రారంభిస్తే ఆందోళన తప్పదు – మాజీ ఎంపిపి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి

**ముత్తారం, ప్రభాతవార్త.**



గ్రీన్ ఫీల్డ్ హైవే కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎంపిపి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి డిమాండ్ చేశారు. నష్ట పరిహారం చెల్లించకుండా పనులు ప్రారంభిస్తే రైతుల పక్షాన పోరాటం తప్పదని హెచ్చరించారు. ముత్తారం మండలం లక్కారం, సర్వారం, మైదంబండ, కేశనపల్లి, పోతారం, అడవీ శ్రీరాంపూర్, ఓడేడు గ్రామాల శివారులలో భూముల్లో ఉన్నటువంటి వ్యవసాయ బావులు, బోర్లు, పైప్‌లైన్లు, చెట్లకు నష్టపరిహారం చెల్లించాకే పనులు ప్రారంభించాలని అన్నారు. అంతేగాకుండా పనులు ప్రారంభించి సాగు చేసిన పంటలను కూడా ధ్వంసం చేశారని అన్నారు. అధికారులు రైతులకు నష్టపరిహారం చెల్లించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# ఈ నెల 12న మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి సమీపంలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పూజారుల ప్రత్యేక పూజల నడుమ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్స వంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ప్రతిష్టాపన మహోత్స వం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.